
మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## రాచపల్లి వరలక్ష్మికి నంది అవార్డు

**హుస్నాబాద్, ఫిబ్రవరి8, ప్రభాతవార్త**

హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి గ్రామానికి చెందిన రాచపనల్లి వరలక్ష్మి తెలంగాణ ఉద్యమంలో ఆటపాటై రాష్ట్రం కోసం పోరాడిన నేపథ్యంలో ఉద్యమ కళాకారుల ఐక్యవేదిక బుదవారం రోజున నంది అవార్డును అందు కున్నట్లు స్వయంగా తెలిపింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ అవార్డును హన్మకొండలోని ఆట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రజా గాయకులు విమలక్క,ఏపూరి సోమన్న,నెర్నల కిషోర్, దరువు అంజన్నలు తనకు అవార్డు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తనకు అవార్డు అందించిన ఉద్యమ కళాకారుల ఐక్యవేదికకు వరలక్ష్మి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



అవార్డు అందుకుంటున్న వరలక్ష్మి

## ప్రధానోపాధ్యాయుల పోస్టులను జిల్లా స్థాయి పోస్టులుగా మార్చాలి

**టీపీటీఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంగయ్య, వెంకట్రామిరెడ్డి**

**కొల్చారం, ఫిబ్రవరి8 ప్రభాతవార్త:**

మల్టీ జోనల్ స్థాయికి ప్రధానోపాధ్యాయుల పోస్టులను మార్చడం వల్ల చాలా జిల్లాలకు దారుణంగా నష్టం జరుగుతుందని టీపీటీఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంగయ్య, వెంకట్రామిరెడ్డిలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెదక్ జిల్లాకు న్యాయంగా రావాల్సిన 66 ప్రమోషన్లకు గాను 18 మందికే వచ్చే అవకాశం ఉందన్నారు. రెండు మూడు జిల్లాలకే సగానికి పైగా హెచ్ఎం ప్రమోషన్లు పొందే అవకాశం ఉందన్నారు. ఈ పరిణామంతో ఆయా జిల్లాల్లో ఎస్ఏ ప్రమోషన్లలో అధికంగా ఖాళీలు ఏర్పడి ఎస్జీటీలు పదోన్నతి పొందే అవకాశం కలదన్నారు. మల్టీ జోనల్ పోస్టులుగా మారడం వల్ల ఆయా జిల్లాల్లోని ఎస్ఏ, ఎస్జీటీలకు అధిక ప్రయోజనం కలుగుతుందన్నారు. అన్ని జిల్లాలకు ప్రయోజనం కలిగించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించాలన్నారు.



భగళాముఖి శక్తిపీఠంలో పూజలు నిర్వహిస్తున్న మదన్‌రెడ్డి, సునితా లక్ష్మారెడ్డి తదితరులు

## వైభవంగా ప్రారంభమైన భగళాముఖి అమ్మవారి మహోత్సవాలు

**-హాజరైన ప్రముఖులు, పెద్దఎత్తున భక్తులు**

**శివ్వంపేట, ఫిబ్రవరి8 ప్రభాతవార్త:**

మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో అత్యంత పుణ్య క్షేత్రంగా నెలకొల్పబడ్డ శ్రీ భగళాముఖి (శక్తిపీఠం) దేవస్థానంలో బుధవారం ప్రారంభమైన మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయాన్ని భగళాముఖి శక్తిపీఠం ఎదురుగా అమ్మవారి జెండాను ఆవిష్కరించి ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వేద పండితులు, శక్తిపీఠం ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని ఊరేగింపుగా తీసుకొచ్చి శక్తిపీఠం ఆవరణలో నెలకొల్పి ప్రత్యేక పూజలు చేశారు. వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో ఈ సందర్భంగా నిర్వహించిన యాగశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 8, 9, 10వ తేదీల్లో ఈ మహోత్సవాలు జరుగనున్నాయి. మొదటి రోజు శక్తిపీఠం దేవాలయాన్ని ప్రారంభించారు. అమ్మవారిని ఇదే సమయంలో నెలకొల్పడం జరిగింది. మొదటి రోజు ప్రారంభమైన మహోత్సవాలకు హాజరై ప్రముఖులను ట్రస్టు సభ్యులు, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త సాదారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి దంపతులు, రాష్ట్ర పర్యాటక శాఖ చైర్మన్ ఉప్పల సంతోష్‌గుప్త, శాసన మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీ యాదవ్, తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ ఇంచార్జి గాలి అనిల్‌కుమార్, భగళాముఖి ట్రస్టు సభ్యులు శివకుమార్‌గౌడ్ దంపతులు, సర్పంచి శ్రీనివాస్‌గౌడ్ దంపతులు, పబ్బా రమేష్‌గుప్త దంపతులు, ముఖ్య నాయకులు పైడి శ్రీధర్‌గుప్త, డి. అశోక్‌గౌడ్, రెడ్డిపల్లి ఆంజనేయులుగౌడ్, కోమాండ్ల ప్రవీణ్‌రెడ్డి, రంగారెడ్డి, కె. సుదర్శన్‌గౌడ్, ఉప్పల సంతోష్‌గుప్త, వంజరి కండల్, గౌరీశంకర్, పోచాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డెక్కిన రైతులు

**- విద్యుత్ సమస్య పరిష్కరించాలని ధర్నా**



రోడ్లపై బైటాయించి నిరసన తెలుపుతున్న రైతులు

**కోహెడ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** వేలపాలలేని కరెంట్ కోతలతో పంటలు ఎండిపోయే ప్రమాదంతో మండలంలోని తీగలకుంటపల్లి గ్రామ రైతులు ఆగ్రహంతో కోహెడ సబ్ స్టేషన్ వద్ద ధర్నా బుధవారం నిర్వహించారు. రైతులకు సంఘీభావంగా మద్దతిచ్చి రైతులతో కలసి ధర్నా రాస్తారోకోలో టికెపి సర్పంచ్ మ్యాకాల చంద్రశేఖర్ రెడ్డితో పాటుగా బిజెపి మండలాధ్యక్షుడు ఖమ్మం వెంకటేష్, బిజెపి శ్రేణులు, కోహెడ ఎంపిటిసి, గ్రామాల రైతులు నిరసన తెలిపారు. సుమారుగా రెండు గంటల పాటుగా ధర్నా రాస్తారోకో చేసి రోడ్డుపై బైటాయించగా పోలీసులు వచ్చాక కరెంట్ ఏఈ వచ్చి ఉన్నతాధికారులతో మాట్లాడి ఆదివారం నుండి సక్రమంగా విద్యుత్ సరఫరా చేస్తామని రైతులు అర్థం చేసుకొని సహకరించాలని విజ్ఞప్తి మేరకు ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ కోహెడ మండలంను అనుకుని ఉన్న నంగునూర్, చిన్నకోడూర్, బెజ్జంకి, చిగురుమామిడి మండలాల్లో లేని కరెంట్ కోతలు ఒక కోహెడ మండలనికే ఎందుకు ఉంటుందన్నారు.త్రీ ఫేస్ కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియక ఇబ్బందులు పడుతున్నామని, ఒక వైపు మొగి పురుగు ఆశించి వరి పంటలు నాశనమవుతుంటే మరోవైపు కరెంట్ కొతలతో మిగిలిన పోలాన్నైనా కాపాడుకోలుకపోతున్నామన్నారు. మొక్క జొన్న, కూరగాయాలు సాగు చేస్తున్న రైతుల పరిస్థితి మరీ అధ్వానంగా మారిందన్నారు. రాష్ట్రంలో 24 గంటలు విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని చెప్పుకునే పాలకులు కళ్ళు తెరచి చైతులు పడుతున్న బాధలు గుర్తించాలని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ మ్యాకల సురేష్ రెడ్డి, రైతులు కొమ్మడి సంజీవ్ రెడ్డి, పులగుర్ల రాజిరెడ్డి, శేకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, ఎల్లయ్య, రాజిరెడ్డి, బాల్ రెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

### బెజ్జంకి,కోహెడలలో..

**బెజ్జంకి,కోహెడ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:**

విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి అంటూ మండలంలోని తోటపల్లి గ్రామంలో గల విద్యుత్ ఉప కేంద్రం ఎదుట వీరాపూర్ గ్రామానికి చేందిన రైతులు బుధవారం బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. త్రీ ఫేస్ కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియక ఇబ్బందులు పడుతున్నామని, ఒక వైపు మొగి పురుగు ఆశించి వరి పంటలు నాశనమవుతుంటే మరోవైపు కరెంట్ కొతలతో మిగిలిన పోలాన్నైనా కాపాడుకోలుకపోతున్నామన్నారు. మొక్క జొన్న, కూరగాయాలు సాగు చేస్తున్న రైతుల పరిస్థితి మరీ అధ్వానంగా మారిందన్నారు. రాష్ట్రంలో 24 గంటలు విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని చెప్పుకునే పాలకులు కళ్ళు తెరచి చైతులు పడుతున్న బాధలు గుర్తించాలని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు 24 గంటలు కరెంట్ అందించి రైతులను ఆదుకోవాలని కోరారు.

## చైర్మెన్‌ను గద్దె దించాల్సిందే!

**మాలో ఎవరికి అవకాశం ఇచ్చినా సమ్మతమే**

**అందోలు-జోగిపేట టిఆర్ఎస్ కౌన్సిలర్లు**

**జోగిపేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** మున్సిపల్ చైర్మెన్‌గా తమలో ఎవరికి అవకాశం ఇచ్చినా అందుకే తమకు సమ్మతమేనని, అంతేతప్ప ప్రస్తుత మున్సిపల్ చైర్మెన్ గూడెం మల్లయ్యను యదావిధిగా కొనసాగించేందుకు తాము పూర్తిగా విరుద్ధమని, ఎట్టిపరిస్థితుల్లో ఆయనను గద్దె దింపటమే తమ లక్ష్యమని అందోలు-జోగిపేట మున్సిపాలిటీకి చెందిన టిఆర్ఎస్ కౌన్సిలర్లు స్పష్టం చేశారు. బుధవారంనాడు అధికార టిఆర్ఎస్ పార్టీకి చెందిన పదకొండు మంది కౌన్సిలర్లు జోగిపేటలోని మున్సిపల్ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో వారు మాట్లాడుతూ చైర్మెన్ ఒంటెద్దుపోకడవల్లనే ఆయనపై అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టామని, అంతేతప్ప పార్టీని బ్లేమ్ చేయడానికి కాదన్నారు. తాము ఎప్పుడు ఎమ్మెల్యే క్రాంతికిరన్‌కు విధేయులమేనని, ఆయనకోసం తాము అన్ని విధాలా పాటుపడతామని తెలిపారు. ప్రస్తుతం చైర్మెన్ పనులు కానివ్వటం లేదని, ఇలా అయితే పార్టీ నష్టపోతుందని, ఆయన కొడుకుతో పనులు చేయిస్తూ బిల్లులు చేసుకుంటున్నారని, మా బిల్లులు మాత్రం పక్కన ఎడుతున్నారని విమర్శించారు. మంత్రి హరీష్‌రావు విజిటేబుల్ మార్కేట్‌కోసం రెండు కోట్లు మంజూరు చేస్తే ఆ పని చేయనివ్వలేదన్నారు. అవసరమైన చోట పనులు చేయకుండా, అవసరంలేనిచోట పనులు చేస్తూ లాభాలు స్వలాభం చూసుకుంటున్నారని అన్నారు. చైర్మెన్ పదవినుంచి ఆయనను తొలగించి మాలో ఎవరికి ఆ అవకాశం ఇచ్చినా సంతోషంగా స్వీకరిస్తామని తెలిపారు. ఆయన ఏకపక్ష నిర్ణయాలవల్లనే మాకు నష్టం చేకూరుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాగరాజు, దుర్గేష్, చందర్, భాగ్యలక్ష్మి, భవాని, జకియాసుల్తాన, గడీండ్ల భారతి, సుమిత్ర, మాధవి, నాయకులు నాగరత్నంగౌడ్, రవీదర్‌గౌడ్, వెంకటేశం, సంతోష్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టిఆర్ఎస్ కౌన్సిలర్లు

## మహిళా సాధికారతకే ప్రభుత్వం ప్రాధాన్యం

**రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి**

**వెల్దుర్తి, ఫిబ్రవరి8 ప్రభాతవార్త:**

మహిళల సంక్షేమాకి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ఆడపిల్లల చదువు ఇంటికి వెలుగునిస్తుందని రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వెనస్‌డే వాక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సునితా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ, ఐసీడీఎస్‌ల ఆధ్వర్యంలో సంయుక్తంగా లింగ వివక్ష రహిత సమాజం కోసం రాష్ట్రంలో నిర్వహిస్తున్న వెనస్‌డే వాక్‌లో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమంల నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళా సాధికారత సాధించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ఆడపిల్ల చదువు ఇంటికి, సమాజానికి వెలుగునిస్తుందన్నారు. ఉమెక్ ట్రాఫికింగ్, ఉమెన్ హెల్ప్‌డెస్క్, చైల్డ్ మ్యారేజెస్, డొమెస్టిక్ వైలెన్స్, చైల్డ్ లేబర్, సైబర్ క్రైమ్, లింగ వివక్షత అంశాల గురించి అన్ని వర్గాల ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ఆడ, మగ ఒకరినొకరు గౌరవించుకుంటూ చక్కటి సమాజాన్ని ఏర్పారుచుకోవాలన్నారు. పిల్లలకు సమాన హక్కు కల్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలను విస్మరించి అభివృద్ధి సాధించడం సాధ్యం కాదన్నారు. అందుకే తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో మహిళల అభివృద్ధితో పాటు వారి భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మహిళలను ప్రత్యేకంగా గౌరవిస్తూ సమాన హక్కులు కల్పిస్తుందన్నారు. ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో షీటీమ్స్, భరోసా సెంటర్లు, సఖి సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. మహిళా కమీషన్ మహిళలకు రక్షణ హక్కులపై అవగాహన కల్పించడంతో పాటు మహిళలకు అండగా నిలుస్తుందన్నారు. మహిళలు తమకు అన్యాయం జరిగితే కమీషన్ దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం మాజీ ఉప సర్పంచి క్రరె వెంకటేశంను ఆమె పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మాజీ, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి స్వప్న, గ్రామ సర్పంచి భాగ్యమ్మ ఆంజనేయులు, ఎస్ఎంసీ చైర్మన్ వెంకటేశం, మాజీ సర్పంచి యాదమ్మ శేఖాగౌడ్, బీఆర్ఎస్ నాయకులు కృష్ణాతగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింలు, శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, గంగాధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఫోటో5: మాట్లాడుతున్న రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి

## కెసిఆర్, ప్రగతిభవన్ గురించి మాట్లాడితే సహించం

**కేంద్రంలో మోడి సర్కార్ విఫలం : ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**

**గజ్వేల్, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):**

భారతదేశానికి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమంలో రోల్‌మోడల్‌గా ఉందని తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం సిఎం మినీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారన్నారు. ముఖ్యంగా రైతుల కోసం కాళేశ్వరం, కొండపోచమ్మ, మల్లన్నసాగర్ లాంటి ఎన్నో రకాల ప్రాజెక్టులు నిర్మాణంచేసి మండుటెండల్లో సైతం రైతుల పొలాలకు గోదావరి జలాలను అందిస్తున్నారన్నారు. భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతుబంధు, రైతుబీమా, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, ఆసరా, వృద్ధాప్య, వికలాంగ పెన్షన్లు, దళిత బంధు, కెసిఆర్ కిట్, గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్, మిషన్ భగీరథ ద్వారా ఇంటిటికి త్రాగునీరు, మిషన్ కాకతీయ, ఇలాంటి ఎన్నో రకాల సంక్షేమ ఫలాలను అవినీతికి తావులేకుండా నేరుగా ప్రజలకు అందిస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌దే అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన చేయడానికి గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి పట్టణ ప్రగతి, పల్లె ప్రగతి కార్యక్రమాల ద్వారా స్వచ్ఛత కార్యక్రమాలను చేపట్టారన్నారు. అన్ని కులాలను సమానంగా చూసిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందన్నారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదరిక నిర్మూలన లక్ష్యంగా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ప్రపంచంలోని పెద్దపెద్ద కంపెనీలు హైద్రాబాద్‌లో పెట్టుబడులు పెట్టడానికి క్యూ కడుతున్నారని దీనికి కారణం సిఎం కెసిఆర్ అన్నారు. 70 సంవత్సరాల కాలంలో బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో దేశానికి, రాష్ట్రానికి ఒరగబెట్టిందేమీ లేదన్నారు. రాష్ట్రం ఏర్పడిన 8 సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని దేశంలో ముందు వరుసలో ఉంచిన ఘనత కెసిఆర్‌కే దక్కిందన్నారు. గాంధీభవన్‌లో రోజుకో పంచాయతీతో పత్రికల్లో ఉండడానికి తపనపడుతున్నారన్నారు. కాంగ్రెస్ హయాంలో ఏ పథకం వచ్చినా అది పెద్ద స్కాం లాగా దోచుకున్నారే తప్ప తెలంగాణ రాష్ట్రానికి ఏమి చేశారని రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి పెట్టిన పేరే స్కీంలు, స్కాంలు, అవినీతి అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో విఫలమైందన్నారు. కేంద్రంలో నరేంద్రమోడి సర్కార్‌పై సిఎం కెసిఆర్ బాణాలను సంధిస్తున్నారన్నారు. మోడి ప్రభుత్వం చేస్తున్న అక్రమాలపై ప్రజలకు ఎప్పటికప్పుడు ఎండగడతారని తెలిపారు. మోడి ప్రభుత్వాన్ని రాబోయే రోజుల్లో దేశ ప్రజలు గద్దె దించడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒక్కరితో రేవంత్‌రెడ్డికి విభేదాలు ఉన్నాయని, పార్టీని చక్కదిద్దుకోవాలని హితవుపలికారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులే కరువవుతారని ఎద్దేవ చేశారు. కెసిఆర్ గురించి, ప్రగతిభవన్ గురించి రేవంత్‌రెడ్డి మరోసారి మాట్లాడితే సహించేదిలేదన్నారు. యావత్ దేశం సిఎం కెసిఆర్ వైపు చూస్తుందని, బిఆర్ఎస్ పార్టీ అంటే నరేంద్రమోడి సర్కార్‌కు వణుకు పుడుతుందన్నారు.

## థర్డ్ ఎడిషన్ మారథాన్‌కు హుస్నాబాద్ సిద్ధం

**- పరుగుకు రెడీ అవుతున్న యువత**
**-పోరుబాట నుంచి ఉపాధి మార్గంలోకి పయణం**

**హుస్నాబాద్, ఫిబ్రవరి8, ప్రభాతవార్త**

రెండు సంవత్సరాలుగా అత్యంత ప్రతిష్టాత్మకంగా హుస్నాబాద్ పట్టణంలో పోలీస్‌శాఖ యువత భవిష్యత్‌కు పునాదులు వేసేందుకు నిర్వహిస్తున్న థర్డ్ఎడిషన్ హాఫ్‌మారథాన్ పరుగులకు పట్టణం సర్వం సిద్ధమైంది. మొట్టమొదటి సారిగా 2021సంవత్సరంలో నిర్వహించిన హాఫ్‌మారథాన్ మంచి పేరుప్రతిష్టను తీసుకువచ్చింది. ఈ సందర్భంగా హాఫ్‌మారథాన్ పరుగుపందెలకు హాజరైన హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితెల సతీష్‌కుమార్ పరుగుపందెంను చూసి యువతకు పోలీస్‌శాఖ ఇస్తున్న ప్రోత్సాహనికి ముగ్ధుడై భవిష్యత్తులో ప్రతీఏటా హుస్నాబాద్ పట్టణంలో హాఫ్‌మారథాన్ పోటీలను నిర్వహిస్తానని ఇచ్చిన హామీ మేరకు హుస్నాబాద్ పోలీస్‌శాఖతో పాటు రన్నింగ్ అసోసియేషన్ భాగస్వామ్యంతో హుస్నాబాద్ శాసనసభ్యులు సతీష్ కుమార్ సైతం తన వంతు ప్రోత్సహం ఉంటుందని ఇచ్చిన మాట మేరకు రెండవమారు నిర్వహించిన హాఫ్‌మారథాన్ దిగ్విజయంగా ముగించడంతో ఈ మారు ఈ ఏడు సైతం హాఫ్‌మారథాన్ పరుగులకు రంగం సిద్ధమైంది.మొదటి సారిగా హుస్నాబాద్ సిఐగా విధులు నిర్వర్తించిన లేతాకుల రఘుపతిరెడ్డి,అప్పుడు అక్కన్నపేట ఎస్ఐగా విధులు నిర్వహించిన కొత్తపల్లి రవిలు రన్నింగ్ అసోసియేషన్ సహకారంతో ముగించడం జరిగింది. అనంతరం రఘుపతిరెడ్డి బదిలీ అనంతరం ప్రస్తుతం పోలీస్‌శాఖ నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన సిఐ ఎర్రల కిరణ్ సైతం మూడవమారు హాఫ్‌మారథాన్ పోటీలకు యువతలో చైతన్యాన్ని నింపి వారి భవిష్యత్తు కోసం క్రమశిక్షణతో ముందుకు సాగేలా చైతన్యపరుస్తున్నారు.నెత్తుటిధారల సజీవసాక్ష్యంగా నిలుస్తున్న హుస్నాబాద్ అమరవీరుల స్థూపం ప్రాంతంలోనే నెత్తుటి చిందులు ఒలికిన నేలలోనే ఇక్కడి యువత పరుగులు పెట్టేలా చేయడం పోలీస్‌శాఖ విజయంగా చెప్పవచ్చు. అనాడు భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి నుండి ప్రజలను విముక్తి చేసేందుకు పోరుబాటలో పయనించిన యువతను సన్మార్గంలో నడిపిస్తూనే వారి భవిష్యత్తుకు బాటలు వేసే యోచనతో పోలీస్‌శాఖ కంకణం కట్టుకున్న తీరుకు యువతనుండి పెద్ద స్పందనే లభిస్తోంది.ఈ హాఫ్ మారథాన్ విజయవంతం చేసేందుకు పోలీస్‌శాఖ యువతను ప్రేరేపించేందుకు తెలుగునాట అత్యంత ఫేమ్ రాసుకోరా సాంబా అంటూ పంచ్‌డైలాగ్‌లతో ఊర్రూతలూగించిన గబ్బర్‌సింగ్ బృందం సభ్యులు బుల్లితెర మాధ్యమాల్లో జబర్ధస్త్ బృందంతోనూ ఇతర కార్యక్రమాల బృందంతో పాటు రియాల్టీషో బిగ్‌బాస్‌లో అత్యంత పేరు తెచ్చుకున్ననరస్సపల్లి అనే గేయంతో పాపులర్ అయిన గంగవ్వతోనూ సైతం హాఫ్‌మారథాన్ ప్రచారాన్ని హుస్నాబాద్ పోలీస్‌శాఖ విస్రృత ప్రచారాన్ని నిర్వహించి ఔత్సాహికుల కు హుస్నాబాద్ పోలీస్‌శాఖ యువతకు మహిళలకు స్వా గతం పలుకుతూ విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తోం ది.ఈ నేపథ్యంలో నిర్వహిస్తున్న హాఫ్ మారథాన్ కార్యక్ర మం ద్వార పోలీస్‌శాఖ యువతను తప్పు త్రోవలో వెల్లకుం డా వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు కృషి చేస్తున్నారు.

మొదటి సారిగా నిర్వహించిన మారథాన్ కార్యక్రమంలో దాదాపు వెయ్యి మంది పాల్గొనగా, రెండవ సారి 15 వందల మంది పాల్గొన్నారు.ఇక ప్రస్తుతం నిర్వహిస్తున్న థార్డ్ ఎడిషన్‌కు ఈనెల 5వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించగా రెండువేల పైచిలుకు మంది ఆన్‌లైన్ చేసుకున్నట్లు పోలీస్ అధికారులు చెబుతున్నారు.ఈ సందర్భంగా నిర్వహిస్తున్న మారథాన్ రన్‌ను విజయవంతం చేయాలని ఇదివరకే హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్,సీఐ ఎర్రల కిరణ్, సిద్దిపేట స్పెషల్ బ్రాంచ్ సీఐ రఘుపతిరెడ్డిలు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు.



మాట్లాడుతున్న ఎసిపి వాసాల సతీష్



పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలిస్తున్న ట్రైనీ ఐఏఎస్ అధికారులు

## పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలు బాగున్నాయి

**-ట్రైనీ ఐఏఎస్ అధికారులు**

**మర్కుక్, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):**

మర్కుక్ మండలకేంద్రంతో పాటు ఎర్రవల్లిలో ఏర్పాటుచేసిన పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలను బుధవారం ట్రైనీ ఐఏఎస్ అధికారులు సందర్శించి బాగున్నాయని కితాబిచ్చారు. పల్లె ప్రకృతి వనంలో క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే రైతు వేదికలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉన్నాయని కొని యాడారు. అనంతరం ట్రైనీ ఐఏఎస్ అధికారులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ గోపాల్‌రావు, సర్పంచ్‌లు భాస్కర్, భాగ్యబిక్షపతి, ఎంపిడిఓ ప్రవీణ్, ఎంపిఓ రాజలింగం, కార్యదర్శులు మౌన, ఈజిఎస్ టిసి రాజు, నాయకులు సుధాకర్‌రెడ్డి, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హరితహారం, పల్లె ప్రకృతి వనాలు భేష్

**-పలు రాష్ట్రాల అటవీ శాఖ అధికారులు**



అటవీ శాఖ అధికారులతో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ ముజామిల్‌ఖాన్

**ములుగు, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):**

తెలంగాణ రాష్ట్రంలో హరితహారం కార్యక్రమం, పల్లె ప్రకృతి వనాలతో పాటు గ్రామాలలో అభివృద్ధి చాలా బాగుందని దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన అటవీ శాఖ అధికారులు కితాబిచ్చారు. బుధవారం ములుగు మండల పరిధిలోని ములుగు, క్షీరసాగర్ గ్రామాలను పలు రాష్ట్రాల అటవీ శాఖ అధికారులు ట్రైనింగ్‌లో భాగంగా సందర్శించారు. వారికి సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ ముజామిల్‌ఖాన్ రాష్ట్రంలో జరుగుతున్న పలు సంక్షేమ పథకాలు, పల్లె ప్రకృతి వనాలు, హరితహారంలో పెంచి మొక్కలను చూపిస్తూ వాటి వల్ల ప్రజలకు జరిగే లాభాలు, ప్రభుత్వం సమకూరుస్తున్న నిధుల కోసం క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, జరుగుతున్న అభివృద్ధి చాలా బాగున్నాయని అన్నారు. కార్యక్రమంలో పిడి గోపాల్‌రావు, ఎంపిడిఓ వెంకటేశ్వర్‌రెడ్డి, కెబిఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొన్యాల బాల్‌రెడ్డి, గ్రామ నాయకులు నర్సింగరావు, తారక సురేష్, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, కొన్యాల శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## తారాస్థాయికి చేరిన మండల కాంగ్రెస్ పార్టీ వర్గ పోరు



మాట్లాడుతున్న ఎంపీపీ భాగ్యలక్ష్మీరెడ్డి, ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షుడు శివకుమార్

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:**

నిన్న, మొన్నటి వరకు రాష్ట్ర స్థాయిలో జరిగిన వర్గ పోరు నేడు మండల స్థాయిలో తారా స్థాయికి చేరింది. బుధవారం చిన్నశంకరంపేట పట్టణంలో స్థానిక ఎంపీపీ భాగ్యలక్ష్మీరెడ్డి విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నేటి నుండి ప్రారంభమైన కాంగ్రెస్ పార్టీ హాత్ సే జోడో యాత్రకు సంబంధించి తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంపై జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళనని చిన్నచూపు చూస్తున్నారని, నా భర్త గోపాల్‌రెడ్డి గడిచిన 25 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీ కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని, పీఏసీఎస్ చైర్మన్‌గా కూడ సేవలందించారని తెలిపారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పార్టీ భలోపేతానికి కృషి చేస్తుంటే, జిల్లా అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మాత్రం సొంత పోకడలతో పార్టీని దిగజారుస్తున్నారని ఆరోపించారు. మండలంలో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టినా కూడ తనకు సమాచారం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల చేత ఎన్నుకోబడిన నాయకురాలినని, ప్రజలకు తమపై విశ్వాసం ఉందని, పార్టీ అభ్యున్నతే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు.ఈ విషయాన్ని తప్పకుండా రాష్ట్ర స్థాయి నాయకుల దృష్టికి తిసుకెళ్తామని వారు తెలిపారు. ఆమె వెంట ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు శివకుమార్‌లు ఉన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

## 'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

**-నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి**

**మెదక్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం ప్రతి ఒక్కరికీ వరంగా మారిందని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. నవాబుపేట గ్రామంలో బుధవారం నిర్వహించిన కంటివెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటివెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించి మందులు, కంటి అద్దాలు అందిస్తారని ఆయన చెప్పారు. గ్రామాల్లో పూర్తి స్థాయిలో కంటివెలుగుపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వై.రమణాగౌడ్, సర్పంచి అశోక్‌రెడ్డి, శివ్వంపేట ఉప స్పంచి రాజీపేట పద్మ వెంకటేష్, ఎంపీటీసీ చెరుకుపల్లి పద్మ, ప్రభుత్వ వైద్యురాలు సాయి సౌమ్య, ఐకేపీ ఏపీఎం వెంకటేశ్వర్లు, జిల్లా రైతు సమన్వయ సమితి డైరెక్టర్ బానోత్ రవి నాయక్, ఉప సర్పంచి ప్రేమ్‌దాస్, నాయకులు రంగ సురేష్‌గౌడ్, గోవర్ధన్‌రెడ్డి, అంజిరెడ్డి పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**-బిజెపి మండల అధ్యక్షుడు కోణం విఠల్**



కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

**పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి మండల అధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో పార్టీ పరిశీలకులు పత్రి రమాకృష్ణతో కలిసి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కోణం విఠల్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కార్యకర్తలు ఇప్పటి నుండి పని చేయాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని సూచించారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని కేసీఆర్ మాట తప్పారని విమర్శించారు. కేసీఆర్ వైఫల్యాలను కూడా క్షేత్రస్థాయిలో ఎండగట్టాలని కార్యకర్తలకు సూచించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ గెలిచి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు శ్రావణ్, నాయకులు కృష్ణ, దమ్ము సాయిలు, విశ్వనాథ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



ఉపాధ్యాయులైన విద్యార్థులు

**పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కె.హర్షవర్ధన్, డీఈవోగా వైష్ణవి, కలెక్టర్‌గా గౌతమ్, డిప్యూటీ ఈవోగా దశరథ్‌లు వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రాజేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చక్కగా తమ విధులను నిర్వర్తించారని కొనియాడారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మోగి పురుగుతో రైతులు జాగ్రత్త వహించాలి : ఏవో

**వెల్దుర్తి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో రైతు శ్రీనివాస్‌కు చెందిన వరి పంట పొలాన్ని బుధవారం మండల వ్యవసాయాధికారి స్వప్న పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సీజన్‌లో ముందుగా వేసుకున్న వరిలో మోగి పురుగు ఎక్కువగా ఆశిస్తుందన్నారు. అదేవిధంగా అగ్గి తెగులు ఉన్నట్లు గమించడం జరిగిందన్నారు. మురుగునీరు ఉన్న పంట పొలాల్లో ఎప్పటికప్పుడు నీటికి తీసివేసి కొత్త నీరు పెట్టాలన్నారు. మోగి పురుగు నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు, ప్రొఫినోపాస్ 2 ఎంఎల్ లీటరు నీటికి, అగ్గి తెలుగు నివారణకకు ట్రైసైక్లోజోల్ 0.6 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో వందన, రైతులు పాల్గొన్నారు.

## వరి పొలాల్లో యూరియాలో డీజిల్ కలిపి పిచికారి చేయొద్దు : ఓవో

**కొల్చారం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** రైతులు వరి పొలాల్లో యూరియాలో డీజిల్‌ను కలిపి పిచికారి చేయొద్దని మండల వ్యవసాయాధికారి శ్వేత సూచించారు. బుధవారం మండల పరిధిలోని రంగంపేట గ్రామంలో వరి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తమ వరి పంట పొలాల్లో యూరియాలో డీజిల్‌ను కలిపి పిచికారీ చేస్తున్నారని, ఇలా చేయడం వల్ల నీటిపై తెట్టెగా ఏర్పడి మొక్క వేళ్లకు గాలి సోకదన్నారు. దీని వల్ల మొక్క కుళ్లిపోతుందని, రైతులకు వరి పంట దిగుబడి తగ్గే ప్రమాదం ఉందన్నారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటించాలని కోరారు. మోగి పురుగు నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు ఎకరాకు లేదా క్లోరాంట్రానిప్రోల్ 60 ఎంఎల్ ఎకరాకు పిచికారి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులకు హెల్మెట్‌పై అవగాహన

**రామాయంపేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** రామాయంపేట పోలీసులు ప్రజలను ప్రమాదంలోనుండి రక్షించడానికి వినూత్న అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామాయంపేట మెదక్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రామాయంపేట సీఐ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు హెల్మెట్ ధరించడం వల్ల జరిగే లాభాలను తెలియజేశారు. అదే విధంగా హెల్మెట్ దరించిన వాహనదారులను నిలిపి గులాబీ పువ్వు ఇచ్చి సత్కరించారు. ఈసందర్భంగా సీఐ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న కారణాల్లో అతి ముఖ్యమైనది హెల్మెట్ ధరించకపోవడం అన్నారు. హెల్మెట్ ధరిస్తే తలకు దెబ్బ తగలకుండా వాహనదారులు ప్రాణాలు రక్షించుకోవచ్చు అన్నారు. హెల్మెట్ లాభాలను ప్రజలకు తెలియజేయడానికి ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. హెల్మెట్ లేనివారికి హెల్మెట్ అందజేస్తూ డబ్బులు కూడా తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని అవగాహన చేసుకొని ప్రాణాలు రక్షించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్, ఎస్ఐ రంజిత్, ఎస్ఐ-2 రామచంద్రనాయక్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



హెల్మెట్ ధరించిన వ్యక్తికి పువ్వు అందిస్తున్న మున్సిపల్ చైర్మెన్ జితేందర్‌గౌడ్, సీఐ చంద్రశేఖర్‌రెడ్డి

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి

**టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాలి అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి**

**నర్సాపూర్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే గ్రామాలు చెందుతాయని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాలి అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, నాయకులు ఆంజనేయులుగౌడ్ అన్నారు. బుధవారం తుజాల్‌పూర్, తిర్మలాపూర్, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో హాత్ సే హాత్ జోడో యాత్రను వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంబించారు. అనంతరం వారు ఆయా గ్రామాల్లో పర్యటిస్తు ఇంటింటికి వెళ్లి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమయ్యారని అన్నారు. ఇచ్చిన హామీలను నేరవేర్చని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వచ్చే ఎన్నికల్లో తగినగుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేవిధంగా ప్రజలు ఆశీర్వదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వారు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రాల మల్లేషం, నాయకులు హాకీమ్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌గుప్త, రిజ్వాన్, రాధాకృష్ణాగౌడ్, శ్రీశైలంయాదవ్, సురేశ్‌నాయక్, ఎద్దు మల్లేష్ యాదవ్, అజ్మత్, రియాజ్, చార్ల మణిదీప్, గుర్రాల అశోక్, నర్సింహారెడ్డి ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



హాత్ సే హాత్‌లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

# రైతు రుణమాఫీకి అరకొర నిధులు

**కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బైరం కుమార్**

**రామాయంపేట మున్సిపాలిటీ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** శాసనసభలో మంత్రి హరీష్‌రావు ప్రవేశపెట్టిన 2023-24 బడ్జెట్‌లో రైతు రుణమాఫీ కొరకు అరకొర నిధులు కేటాయించి చేతులు దుపుకున్నారని కాంగ్రెస్‌పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శి బైరం కుమార్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లోనైనా రుణమాఫీ జరుగుతుందని ఆశించిన రైతులకు నిరాశే మిగిలిందన్నారు. 2018 డిసెంబర్ నాటికి రాష్ట్రంలో వివిధ బ్యాంకుల్లో పేరుకుపోయిన రైతుల రుణాలు దాదాపుగా రూ.24,785కోట్లు ఉండగా గత నాలుగేళ్లలో ఇప్పటివరకు రైతు రుణమాఫీ పథకం కింద రెండు దఫాలుగా నిధులు కేటాయించి ప్రభుత్వం కేవలం రూ.763 కోట్ల బకాయిలు మాత్రమే మాఫీచేసిందన్నారు. రైతులకు రూ.1లక్ష వరకు మాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం కేవలం రూ.37 వేల వరకు మాఫీ చేసిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చిన రూ.1 లక్ష వరకు రుణమాఫీ చెయ్యాలంటే, రుణమాఫీ పథకం సంపూర్ణంగా అమలుకావాలంటే 2023-24 బడ్జెట్ లో రూ.20,875 కోట్లు కేటాయించాల్సి ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం అందులో 1/3 వంతు అనగా రూ. 6,385 కోట్లు కేటాయించి రాష్ట్ర రైతులకు తీవ్రమైన ఆవేదనను మిగిల్చిందని వాపోయారు. ఇదిలా ఉండగా రాష్ట్ర వ్యవసాయశాఖ మాత్రం రైతు రుణ మాఫీ కోసం కేవలం రూ.4 వేల కోట్లు మాత్రమే కేటాయించాలని ప్రతిపాదనలు పంపడం ఇంకా హాస్యాస్పదం అన్నారు. రైతు ప్రభుత్వం అని, రైతుల సంక్షేమం కోసమే పనిచేసే ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం హామీలు ఇవ్వడంలో ఖూరత్వం, ఇచ్చిన హామీలు అమలు చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తుందని దుయ్యబట్టారు. ఇటువంటి విధానాన్ని రైతుల పక్షాన ప్రభుత్వానికి విచారం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రేపు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఏక కాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని రైతులకు హామీ ఇచ్చేలా కాంగ్రెస్ పార్టీ అన్ని గ్రామ, పట్టణ, మండల, మున్సిపల్, బ్లాక్, జిల్లా అధ్యక్షుల ద్వారా రాష్ట్ర నాయకత్వ దృష్టికి తీసుకెళ్లేలా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి చేస్తామన్నారు. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ హామీ ఇస్తే 100 శాతం అమలు చేస్తుందని, రైతుల్లో ప్రగాఢమైన విశ్వాసం ఉన్నందున రూ.2లక్షల వరకు ఏకకాలంలో రుణమాఫీ హామీ ద్వారా రైతుల్లో ఆత్మవిశ్వాసం కలుగుతుందని అన్నారు. రైతులు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందనే వారి నమ్మకాన్ని మరోసారి నిజం చేసి రైతుల్లో ధైర్యం నింపుతుందని ఆశిస్తున్నామన్నారు.



భాగ్యనగరంలో పోలీసులు అరెస్ట్ చేసిన బిజెపి నాయకులు

## ఫసల్ బీమా అమలు చేయాలి

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం రాష్ట్ర కిసాన్ మోర్చ పిలుపు మేరకు భాగ్యనగరంలోని అసెంబ్లీ, వ్యవసాయ కమిషనరేట్ ముట్టడికి వెళ్లగా పోలీసులు వారిని అడ్డుకొని అబిడ్స్ ఠాణాకు తరలించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ రైతులకు సిఎం కేసీఆర్ ఏకకాలంలో లక్షరుపాయల రుణమాఫీని అందిస్తానని చెప్పి నేటికి ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్నానని చెప్పి కోతలు విధిస్తున్నారని, ఇంకెన్నాళ్లు రైతులను, ప్రజలను మోసం చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు. కిసాన్ మోర్చ అసెంబ్లీ కన్వినర్, శ్రీపాల్, నాయకులు సంగన్న, గణేష్, రవికాంత్, పద్మయ్య, సిద్దిరాములు, కిషన్, ఎల్లన్న, కిసాన్ మోర్చ కార్యకర్తలు పాల్గొన్నారు.

## షేక్ షాబోద్దీన్ దర్గా ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న రాజిరెడ్డి

**కొల్చారం, ఫిబ్రవరి8 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని షేక్‌షాబోద్దీన్ దర్గా ఉర్సు ఉత్సవాల్లో బుధవారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అక్రమ్, యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి సమీరుద్దీన్‌లు ఆవుల రాజిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ నాయకులు, గ్రామ మైనార్టీ సెల్ యువకులు, నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి సురేష్‌నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశంగౌడ్, నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ యుజవన కాంగ్రెస్ అధ్యక్షులు రియాజ్ అలీ, నర్సాపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, నర్సాపూర్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అజ్మత్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగాసాని మహేశ్వర్‌రెడ్డి, నాయకులు డా. బాలరాజు, ఖలీమ్, ఆయుబ్, నజీర్ బాయ్, మున్ను బాయ్, యూనుస్, చోటు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో సామాజిక భావోద్వేగ నైపుణ్యాలపై అవగాహన

**కొల్చారం, ఫిబ్రవరి8 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం లెర్నింగ్ కర్వ్ లైఫ్ స్కిల్క్ ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పిల్లల్లో సామాజిక భావోద్వేగ నైపుణ్యాలు పెంపొందించడానికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల్లో సామాజిక భావోద్వేగ నైపుణ్యాలు పెంపొందించడానికి ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలతో కలిసి చేస్తున్నామన్నారు. తెలంగాణలో 200కు పైగా పాఠశాలల్లో రెండేళ్లగా ప్రోగ్రామ్ ద్వారా పిల్లలు నేర్చుకున్న నైపుణ్యాలను రోల్ ప్లే, డ్రామా, నృత్య రూపకంలో ప్రదర్శించడానికి రిసోనెట్-2023 అనేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఇందలో భాగంగా తమకు సహకరిస్తూ, ప్రోగ్రామ్ ద్వారా పిల్లల్లో ఎంతో నైపుణ్యాభివృద్ధికి తోడ్పడిన కేజీబీవీ పాఠశాల యాజమాన్యాన్ని సత్కరిస్తూ కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.ఈసందర్భంగా రామాయంపేట, శంకరంపేట, మెదక్, కొల్చారం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు ఒకచోటికి చేరి ప్రదర్శనలు ఇచ్చారు.కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా లర్నింగ్ కర్వ్ సీఈవో సుబ్బు పరమేశ్వర్, కోఫౌండర్ గాయత్రి, లర్నింగ్ కర్వ్ ప్రతినిధులు స్వప్న, కవిత, ప్రణీత, తులసి, మాధవి, ఎస్‌వో శ్వేత, కేజీబీవీ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ భాగ్యలక్ష్మీరెడ్డి

## మండల సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు గైర్హాజరు

**హాజరుకాని సర్పంచ్‌లకు షోకాజ్ నోటీసులు**

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:** ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు మండల సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైతే ఎలా అని ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మీరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఎంపీపీ అధ్యక్షతన మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలోని సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ 28 గ్రామాల సర్పంచులు సమావేశానికి హాజరు కాలేదని, కొన్ని శాఖల ప్రభుత్వ అధికారులు సైతం హాజరు కాకపోవడంపై ఆమె మండిపడ్డారు. హాజరు కాని సర్పంచులకు షోకాజ్ నోటిసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశానికి రాకపోవడానికిగల కారణాలను లిఖిత పూర్వక సమాధానం అందించాలని, లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ప్రజా సమస్యలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన భాద్యత అధికారులదని, ప్రజా ప్రతినిధులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని, మూడు నెలలకోకసారి నిర్వహించే సమావేశానికి రాకపోతే ఎలా అని ఆమె ప్రశ్నించారు. సర్పంచులు హాజరుకాకపోవడంతో మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు శివకుమార్‌తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు సైతం సభను బహిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవిణ్, ఎంపీవో గిరధ్‌రెడ్డి పాల్గొన్నారు.


## కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి

**పార్టీ మండల అధ్యక్షుడు పోతరాజు రమణ**

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:** గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో రైతు కళ్లల్లో ఉన్న సంతోషం ఇప్పుడు లేదని, పథకాల పేరుతో తెలంగాణ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోతరాజు రమణ అన్నారు. బుధవారం హాత్ సే జోడో కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని టి.మాందాపూర్, మాందాపూర్ తండా, గజగట్లపల్లి గ్రామాల మీదుగా పాదయాత్రలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, రైతులకు మేలు కాంగ్రెస్ పార్టీ హాయంలోనే జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, టీ మాందాపూర్, గజగట్లపల్లి, ఎస్ కొండాపూర్ గ్రామాలలో అటవి ప్రాంత శివారులో కాంగ్రెస్ పార్టీ హాయంలో ఇచ్చిన పోడు భూముల పేరిట భారస ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని ఆయన తెలిపారు. ఏక కాలంలో లక్ష రుపాయల రుణమాఫీ అందిస్తామన్న ఇప్పుడు ఆ ఊసే లేదన్నారు.గత ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామిని కూడ నెరవేర్చలేదన్నారు.తెలంగాణలో కేసీఆర్ కుటుంబం మాత్రం బంగారు కుటుంభంగా మారిందని ఎద్దేవా చేశారు. రైతులకు రుణమాఫీ, డబుల్ బెడ్‌రూం, నిరుద్యోగ భృతి అవి మాటల వరకే ఉన్నాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సుప్రభాత్ రావు, ప్రభాకర్‌రెడ్డి, ఆంజనేయులు, శ్రీమన్నారాయణ రెడ్డి, రమేష్‌రెడ్డి, శ్యాం, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, ప్రసాద్ గౌడ్, నాయకులు ఆంజాగౌడ్, ఉదయ్, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన శ్రీగంధబేరుండ లక్ష్మీనర్సింహస్వామి జాతర ఉత్సవాలు

**నర్సాపూర్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని లింగాపూర్‌లో ఈ నెల 4 నుంచి 8వ తేదీవరకు ఐదు రోజులపాటు శ్రీగంధబేరుండ లక్ష్మి నర్సింహస్వామి జాతర ఉత్సవాలు ఘనంగా ముగిశాయని సర్పంచ్ ఉప్పలపు అశోక్, ఎంపిటిసీ శ్రీనివాస్‌గుప్త తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటిరోజు స్వామి గుట్టపైకి వేంచేయుట, రెండవరోజు కళ్యాణం, మూడవ రోజు సత్యనారాయణ వ్రతాలు, మొక్కులు తీర్చుట, గుమ్మడమ్మ ఆలయం వద్ద అగ్నిగుండాలు, బండ్లు తిరుగుట, రాత్రి అంజమ్మ చరిత్ర భాగవతం, నాలుగవ రోజు పాచిబండ్లు తిరుగుట, ఒగ్గు కథ తీర్థ ప్రసాద వితరణ, ఐదవ రోజున గుట్టపై నుండి స్వామి వారు పల్లకిలో గ్రామానికి తిరిగివచ్చుట వంటి కార్యక్రమాలు జరిగాయని వారు తెలిపారు. ఉత్సవాలకు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, జాతీయ సేవారత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్, బిజెపి నాయకులు సింగాయిపల్లి గోపి, వాల్దాస్ మల్లేష్‌గౌడ్, నాయకులు రఘువీరారెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు నరసింహరావునాయక్, పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ తదితరులు లక్ష్మినర్సింహస్వామిని దర్శించుకున్నారు. ఉత్సవాలకు హాజరైన ప్రముఖులకు సర్పంచ్ అశోక్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంది శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచ్ లక్ష్మయ్య, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు వెంకటయ్య, లక్ష్మినర్సయ్య, సాలె నర్సింలు, దండు నారాయణ, కంజర్ల ఆంజనేయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



శ్రీగంధబేరుండ లక్ష్మి నర్సింహస్వామిని దర్శించుకున్న నర్సాపూర్ బిజెపి నాయకులు



విగ్రహాల ప్రతిష్టలో పాల్గొన్న చంద్రకాంత్‌రెడ్డి, రాంచందర్ దంపతులు

## శ్రీసీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు ప్రారంభం

**నర్సాపూర్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** నర్సాపూర్ వెల్దుర్తి ప్రధాన రోడ్డులోని లింగాపూర్ శివారులోగల లాలూతండా వద్ద నూతనంగా నిర్మించిన శ్రీరామనారాయణ క్షేత్రంలో బుధవారం శ్రీసీతారామ చంద్రస్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ట్రస్ట్ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి దంపతులు, ధర్మకర్త పి.రాంచందర్ దంపతులు ఆధ్వర్యంలో మొదటిరోజు గణపతి పూజ, గరుపూజ, గోపూజ, స్వస్తి వాచనమ్, ప్రతిష్టా సంకల్పం, పుణ్యావాచనం నిర్వహించారు. అంతేగాక ప్రతిష్టా విగ్రహాలను ఘనంగా ఊరేగించడం జరిగింది. వేద పండితులు హరికృష్ణశర్మ, హరిప్రసాద్‌శర్మ మంత్రోచ్ఛరణల మధ్యన ధ్వజ స్తంభ జెండాను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి అనిల్‌కుమార్, ఉమ్మడి జిల్లా జడ్పి మాజీ చైర్‌పర్సన్ రాజమణి, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్‌గుప్త, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్రాల మల్లేషం, నాయకులు ఆంజనేయులుగౌడ్, శ్రీనివాస్‌గుప్త, రిజ్వాన్, రాధాకృష్ణాగౌడ్, శ్రీశైలంయాదవ్, సురేశ్‌నాయక్, ఎద్దు మల్లేష్‌యాదవ్, అజ్మత్, రియాజ్, గుర్రాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## శివనామ స్మరణతో మార్మోగిన వెంకట్రావ్‌పేట

**కౌడిపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెంకట్రావ్‌పేట గ్రామానికి చెందిన 17 మంది శివ మాలాధారణ చేసుకుని మండల దీక్ష చేస్తున్న శివ స్వాములు బుధవారం జ్యోతీర్ముడి ధారణ సమయంలో శివ నామస్మరణతో గ్రామమంతా మార్మోగిపోయింది. ముందుగా శివస్వాములు శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలోని శివలింగానికి పంచామృతాభిషేకం, భిళ్వపుష్పపత్రాలతో పూజలు నిర్వహించారు. అనంతరం వీరు ఉత్తర భారతదేశంలో ఉన్న కాశి విశ్వనాథేశ్వరస్వామి ఆలయంతోపాటు పలు జ్యోతిర్లింగాల దర్శనాలకు రెండు ప్రత్యేక వాహనాలలో వెళ్లారు. ఈ సందర్భంగా అన్నదాణ వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్‌గౌడ్ గురు శివ, కౌడిపల్లి యేల్లల శివ, ప్రతాప్‌రెడ్డిశివ, రాజురెడ్డి శివ, జగంపేట సత్యనారాణగౌడు గురు శివ, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సొసైటీ రుణాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**పిఎసిఎస్ చైర్మన్ బాదె చంద్రం**



రైతుకు పౌల్ట్రీ లోన్ చెక్కు అందజేస్తున్న పీఏసీఎస్ చైర్మెన్ బాదె చంద్రం

**రామాయంపేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** రామాయంపేట ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం నుండి రైతులకు వివిధ రకాల రుణాలు ఇవ్వడం జరుగుతుందని సొసైటీ పరిధిలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రామాయంపేట పాక్స్ చైర్మెన్ బాదె చంద్రం అన్నారు. బుధవారం ఆయన సొసైటీ పరిధిలోని నిజాంపేట మండలం నస్కల్ గ్రామానికి చెందిన మహిళా పౌల్ట్రీ రైతు మంగలి సిద్ధవ్వకు పౌల్ట్రీ లోన్ కింద రూ.18 లక్షల చెక్కును అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంఘం నుండి వివిధ రైతు రుణాలు ఇవ్వడం జరుగుతుందని, అలాగే రైతులు తీసుకున్న రుణాలు టైం ప్రకారం కట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి, సీఈఓ పుట్టి నర్సింలు, సెక్రటరీ పిట్ల శ్రీనివాస్, కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలు దగ్ధం



మెదక్ పట్టణంలో బడ్జెట్ పత్రాలను దగ్ధం చేస్తున్న ఎస్‌ఎఫ్ఐ నాయకులు

**మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి మొండిచేయి చూపిందని ఎస్‌ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రవీణ్, సంతోష్ అన్నారు. బుధవారం ఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలోని కొత్త బస్టాండ్‌లో బడ్జెట్ పత్రాలను దహనంచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విస్మరిస్తున్నాయని, విద్యను బహుజన, బడుగు, బలహీన, మధ్యతరగతి, పేద విద్యార్థులకు అందని ద్రాక్షగా మారుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తామన్న హామీని మరచిపోయారన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో పాఠశాలలను ధ్వంసం చేసి నిధులు లేక వదిలేశారన్నారు. దాదాపు 3 వేల కోట్లకు పైగా ఉన్నటువంటి పెండింగ్ స్కాలర్‌షిప్, రియంబర్స్‌మెంట్‌లను విడుదల చేయకుండా కేవలం 19 వేల కోట్ల నిధులను విద్యా రంగానికి కేటాయించడం సరైన ఆలోచన కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జగన్, సహాయ కార్యదర్శి అజయ్ కుమార్, ఎస్‌ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి కార్యవర్గం ఎన్నిక



దర్పల్లిలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంటున్న దృశ్యం

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:** మండల పరిధి ధర్పల్లి గ్రామంలో పద్మశాలి గ్రామ కార్యవర్గాన్ని బుధవారం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షునిగా నాగరాజు, ఉపాధ్యక్షునిగా సుధాకర్, కార్యదర్శిగా శంకర్, సలహదారునిగా సుభాష్, కోశాధికారిగా నర్సింలు, సలహదారులుగా నర్సింలు, యాదగిరి, నరేష్‌లను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో అంబదాస్, వనం నర్సింలు, కృష్ణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా వైద్యాధికారి చందు నాయక్**

**కొల్చారం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:**

పేద ప్రజల కోసం తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్యాధికారి చందు నాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాల్లో ఎలాంటి లోపాలకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. అవసరమైన వారికి నేత్ర పరీక్షలు నిర్వహించి మందులు, కంటి అద్దాలు పంపిణీ చేయాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి రమేష్ నాయక్, స్థానిక సర్పంచి సువర్ణ రమేష్, బీఆర్ఎస్ నాయకులు రూప్లా నాయక్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, కంటి వెలుగు సిబ్బంది ఉన్నారు.



కంటి వెలుగు పథకాన్ని ప్రారంభిస్తున్న రోజాశర్మ

## 'కంటివెలుగు' దేశానికే ఆదర్శం

**జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ రోజారాధాకృష్ణశర్మ**

**చిన్నకోడూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శమని సిద్దిపేట జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ రోజారాధాకృష్ణశర్మ అన్నారు. బుధవారం రామునిపట్ల గ్రామంలో సర్పంచ్ శ్రీనివాస్‌తో కలిసి కంటి వెలుగు పథకాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలందరికి కంటిచూపు రక్షణ కోసం ప్రత్యేకంగా సిఎం కేసిఈఆర్ కంటి వెలుగు పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆనంతరం అదే గ్రామంలో స్టీల్ బ్యాంక్‌ను ఆమె ప్రారంభించారు. మహిళలకు వడ్డీలేని రుణాలు ఇస్తున్నందుకు సిఎం కేసిఆర్, మంత్రి హరీష్‌రావు చిత్ర పటాలకు వారు పాలాబిషేకం చేశారు. కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి దేవకి, ఎంపీపీ ఉపాధ్యక్షులు పాపయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ వనిత రవీందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుంటయ్య, రైతు సమన్వయ జిల్లా సభ్యులు వెంకటేశం, గంగపురం సొసైటి చైర్మన్ కనకరాజు, అల్లిపురం సొసైటి సభ్యులు సదానందంగౌడ్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎపిఎం మహిపాల్, సర్పంచ్‌లు శ్రీపివాస్, మహేందర్, ఎంపీటీసీ జ్యోతిచంద్రం, నాయకులు మహేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

### కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపిపి



కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఎంపిపి

**హుస్నాబాద్ రూరల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** మండలంలోని జిల్లలగడ్డ గ్రామంలో బుధవారం ఎంపిపి లకావత్ మానససుభాష్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ సిఈవో రమేష్ సందర్శించారు. కంటి వెలుగు కార్యక్రమంలో గ్రామానికి చెందిన 181 మంది కంటి పరీక్షలు చేయించుకున్నట్లు వారు తెలిపారు. గ్రామంలో మరో నాలుగురోజులు ఉంటుందని ప్రతీ ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎంపిడివో కుమారస్వామితో పాటు తదితరులు పాల్గొన్నారు.

### కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**-ఇంటింటి ప్రచారంలో మున్సిపల్ వైస్ చైర్మన్**



ఇంటింటి ప్రచారంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అయిలేని అనిత

**హుస్నాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ వైస్‌చైర్మన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని నాలుగోవార్డులో ప్రజలకు కంటివెలుగు కార్యక్రమంపై ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ పైస శ్రీకాంత్, ఆర్పి శోభ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఫోరం అధ్యక్షుడి తీరుపై సర్పంచుల అసంతృప్తి

**బెజ్జంకి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న సదరు సర్పంచ్ తీరుపై మండలలోని పలు గ్రామాల సర్పంచులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. మండలంలోని 16 గ్రామాల సర్పంచులు బుధవారం రహస్యంగా భేటి అవడం చర్చానీయశంగా మారింది. సర్పంచులకు పలుకార్యక్రమాల్లో మండల అధికారులు సర్పంచులను అగౌరవపరిచేలా వ్యవహరిస్తున్నారని, మండల అధికారులు పట్ల వ్యవహరిస్తున్న తీరు పై పలు మార్లు సర్పంచుల ఫోరం అధ్యక్షుడికి విన్నవించుకున్న పట్టించుకోవడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సర్పంచుల సమస్యలను పరిష్కరించడానికి ఎకగ్రీవంగా ఎన్నుకున్న నాయకులు కేవలం పదివి వ్యామోహంతోనే భాధ్యతలు చేపట్టి, తలెత్తుతున్న సమస్యల పరిష్కరించడంతో పూర్తిగా విఫలమయ్యారని పలువురు సర్పంచులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరిస్తారో...లేక కొనసాగిస్తారోనని మండల ప్రజలు వేచి చూస్తున్నారు.

### రేవంత్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలి

**-బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి**



మాట్లాడుతున్న మర్కుక్ కరుణాకర్‌రెడ్డి

**మర్కుక్, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):** పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మర్కుక్ కరుణాకర్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి మేడారం నుండి తలపెట్టిన పాదయాత్రలో బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడడం సరైన పద్దతి కాదని, ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలోనే రాష్ట్రం ఎంతగానో అభివృద్ధి చెందిందని గుర్తుచేశారు. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం అభివృద్ధిలో ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఉంటూ పార్టీకి ఏకతాటిగా నడపలేనిమీరు చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి, ప్రజలను మభ్యపెట్టడానికే యాత్ర ప్రారంభించినట్లు ఆరోపించారు. తెలంగాణ పల్లె ల్లో ప్రతి కుటుంబంలో ఏదో ఒకరూపంలో కెసిఆర్ ప్రభుత్వ పథకాలు అమలవుతున్నాయని, మరోసారి రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలుచేస్తే ఊరుకోమని హెచ్చరించారు. సమావేశంలో మండల బిఆర్ఎస్ బిసిసెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్, సర్పంచ్‌లు భాస్కర్, అశోక్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు సంతోష్‌రెడ్డి, పాములపర్తి బిఆర్ఎస్ అధ్యక్షుడు పిట్ల మహేష్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

### మహ్మదాపూర్‌లో ఉచిత పశువైద్య శిబిరం

**హుస్నాబాద్‌రూరల్, ఫిబ్రవరి8, ప్రభాతవార్త:** మండలంలోని మహ్మదాపూర్ గ్రామంలో బుధవారం పశువైద్య, సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. 84 పశువులకు వైద్యం చేయడంతో పాటు మరో 58 పశువులకు దీర్ఘకాలిక గర్భకోత వ్యాధికి చికిత్స చేసినట్లు హుస్నాబాద్ సహాయ సంచారకులు డా వెంకటరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డా విజయ్‌భార్గవ్, సిబ్బంది ఉమానాయక్, కిరణ్‌కుమార్, బుచ్చయ్య, క్రాంతికుమార్‌రాజు, కృష్ణ పాల్గొన్నారు.

# పచ్చని తెలంగాణలో చిచ్చు పెట్టాలని విపక్షాల యత్నం

**బిఆర్ఎస్ పార్టీకి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక రెచ్చగొట్టేల వ్యాఖ్యలు**
**ఉద్యమకారులపై గన్ ఎక్కుపెట్టిన వ్యక్తి రేవంత్ రెడ్డి**
**సిద్దిపేట మార్కెట్ యార్డు డైరెక్టర్ దరిపల్లి శ్రీను**



మాట్లాడుతున్న దరిపల్లి శ్రీను

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** పచ్చగా ఉన్న తెలంగాణలో చిచ్చు పెట్టి అల్లర్లు లేపాలని విపక్షాలు ప్రయత్నిస్తున్నాయని సిద్దిపేట మార్కెట్ యార్డు డైరెక్టర్ దరిపల్లి శ్రీను ధ్వజమెత్తారు. బుధవారం సిద్దిపేట మార్కెట్ యార్డులో మాట్లాడుతూ సిఎం కేసిఆర్ నివసించే ప్రగతి భవన్ ను నక్సలైట్లు కూల్చివేయాలని ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడిన రేవంత్ రెడ్డిపై వెంటనే పీడీ యాక్ట్ నమోదు చేసి అరెస్టు చేయాలన్నారు. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని లేదంటే ప్రజా క్షేత్రంలో శిక్ష తప్పదన్నారు. తెలంగాణలో కాదు దేశంలో బిఆర్ఎస్ పార్టీకి, సిఎం కేసిఆర్‌కి వస్తున్న ప్రజాధరణచూసి ఓర్వలేక ఇలా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన రేవంత్‌రెడ్డి అక్రమ కేసుల గురించి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. తెలంగాణ ఉద్యమం సాగుతున్న సమయంలో సమైక్యాంధ్ర నేతలకు తొత్తులుగా ఉన్న మీరు కేటిఆర్‌ను విమర్శించే స్థాయికి ఎదిగావా అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమకారులపై గన్ ఎక్కుపెట్టి చంపుతానని బెదిరించిన విషయం తెలంగాణ ప్రజలు ఇంక మర్చిపోలేరన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎన్నో కేసులను ఎదుర్కొన్న వ్యక్తి కేటిఆర్ అయితే ఉద్యమానికి ద్రోహం చేసిన వ్యక్తి రేంవత్ రెడ్డి అని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పబ్బా పరమేశ్వర్, నరేష్, అజయ్, సంపత్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**టిపిసిసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి పూజల హరికృష్ణ**




కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగుర వేస్తున్న దృశ్యం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూజల హరికృష్ణ అన్నారు. టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా బుధవారం సిద్దిపేట రూరల్‌మండలంలోని పుల్లూర్ గ్రామంలో పాదయాత్ర రెండవ రోజుకు చేరుకుంది. పార్టీ జెండాను ఎగర వేశారు. ఇంటింటీకి తీరుగుత రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా పూజల హరికృష్ణ మాట్లాడుతూ భారత దేశాన్ని అప్పుల కుప్పగా మార్చి, దేశ సంపదను ఆదాని చేతుల్లో పెట్టిన ప్రధానమంత్రి నరేంద్రమోదిని, బిజెపి పార్టీని ఇంటికి పంపించేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. ఎంతో త్యాగం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీకి నమ్మకద్రోహం చేసి నీల్లు, నిధులు, నియామకాలు పేరిట అధికారంలోని వచ్చిన కేసిఆర్ రాష్ట్ర ప్రజలను నిండా ముంచారని ధ్వజమెత్తారు. బిఆర్ఎస్, బిజెపి అవినితి ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను క్లుప్తంగా వివరిస్తున్నామని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారం చేపట్టబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంప మహేందర్, బొమ్మల యాదగిరి, ఖాలీముద్దీన్, మహిళ నాయకురాల్లు లక్ష్మి, చంద్రం, సూర్యవర్మ, నాయకులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పాలనలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్‌గౌడ్**



మాట్లాడుతున్న అంబటి బాలేష్‌గౌడ్

**గజ్వేల్, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):** సిఎం కెసిఆర్ తొమ్మిదేళ్ళ పాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయని, అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా శక్తి కేంద్ర సభల కో-ఆర్డినేటర్ అంబటి బాలేష్‌గౌడ్ అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ కెసిఆర్ మాయ మాటలు, అబద్దపు హామీలతో గద్దెనెక్కి కెసిఆర్ కుటుంబం అభివృద్ధి చెందితేనే రాష్ట్రం మొత్తం అభివృద్ధి చెందుతున్నట్లు ప్రజలను నిమ్మంచే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ కొనసాగిస్తున్న కుటుంబ, అవినీతి, నియంతృత్వ, అసమర్థ పాలనను ప్రజలకు తెలియజేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి శక్తి కేంద్ర సభలు (స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లు) నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నీళ్ళు, నిధులు, నియామకాల కోసం పోరాడిన తెలంగాణ ప్రజలు కెసిఆర్ చేతిలో మోసపోయారని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అన్నీ పక్కన పెట్టారని ఏ ఒక్కటి అమలు కావడం లేదన్నారు. కేంద్రంలో నరేంద్రమోడి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తామని తెలిపారు. ప్రపంచ దేశాలలో భారత్‌ను ఒక శక్తివంతమైన దేశంగా నిలిపేందుకు నరేంద్రమోడి చేస్తున్న కృషిని వివరిస్తామన్నారు. కార్యక్రమంలో బిజెపి మెదక్ పార్లమెంట్ కన్వీనర్ రాంమోహన్‌గౌడ్, నాయకులు ఎల్లు రాంరెడ్డి, గురువారెడ్డి, పేర్ల శ్రీనివాస్, వెంకటరమణ, కుడిక్యాల రాములు, నందన్‌గౌడ్, నందాల శ్రీనివాస్, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ సాయిబాబా, ఉప్పల మధుసూదన్, సురేష్, మహేష్, మనోహర్ యాదవ్, కమ్మరి శ్రీనివాస్, రమేష్, శ్రీకాంత్, అశోక్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

### చిన్నకోడురులో బిజెపి నాయకుల సమావేశం

**చిన్నకొడురు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల కమిటీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పిట్ల రాములు మాట్లాడుతూ.. మండలంలో ఫిబ్రవరి 10 దేది నుండి 25వ తేది వరకు శక్తి కేంద్రాల కార్నర్ పాయింట్‌లో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల్ హాజరు అవుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి భూమేష్‌గౌడ్, కార్యవర్గ సభ్యులు మహేందర్‌రెడ్డి, ఎర్రవల్లి రాజిరెడ్డి, ఎదుల శ్రీనివాస్, ఓబిసి మోర్చా కార్యదర్శి నిమ్మల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి అక్కి సంతోష్‌కుమార్, ఓబిసి మోర్చా అధ్యక్షులు చింతల చంద్రం, అక్కిపెల్లి శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### గిరిజన విద్యార్థులకు సైన్స్‌పై అవగాహన

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రాంతంలోని గిరిజన, గ్రామీణ పాఠశాల విద్యార్థులలో శాస్త్ర విజ్ఞానం(సైన్స్)పై అవగాహన ఏర్పరచి, కార్యచరణ ఆధారిత అభ్యాసం ద్వారా శాస్త్రం పట్ల వారి వైఖరిని మార్చే లక్ష్యంతో వైజ్ఞానిక ప్రదర్శన, క్విజ్ పోటీలను హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం నిర్వహించనున్నది. క్రిస్టలోగ్రఫీ సొసైటీ ఆఫ్ ఇండియా సౌజన్యంతో విద్యార్థులకు చేరవయ్యే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండలం, పడమట నరసాపూరంలో ఈనెల 10వ తేదీన ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు బుధవారం తెలియజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్, హైదరాబాద్‌లోని ఆదాయపు పన్ను శాఖ కమిషనర్ జీవన్‌లాల్ లావుడ్యాలు పాల్గొంటారని ప్రిన్సిపల్ వివరించారు. ఆసక్తిగల విద్యార్థులు తమ పేర్లను ఉచితంగానే నమోదు చేసుకోవచ్చన్నారు.



ఎన్‌సిసి క్యాడట్లకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

### ఎన్‌సిసి క్యాడట్లకు ఆయుధ శిక్షణ

**గజ్వేల్, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):** గజ్వేల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాలుర సముదాయంలో ఎన్‌సిసి క్యాడట్లకు సంగారెడ్డి బెటాలియన్ వారిచే బుధవారం ఆయుధ శిక్షణ ఇచ్చారు. శిక్షణలో భాగంగా క్యాడట్లకు ఆయుధ కవాతు, మ్యాప్ రీడింగ్, ఆయుధ నిర్మాణంపై తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి బెటాలియన్ నుండి విచ్చేసిన నాయబ్ సుబేదార్ మంజీత్‌సింగ్, హవిల్దార్ నరేన్‌సింగ్, రాకేష్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఎన్‌సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ భవాని, క్యాడట్లు పాల్గొన్నారు.

### కాళికాదేవి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆహ్వానం

**చౌడపూర్ ఫిబ్రవరి8, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని మక్త వెంకటాపూర్ గ్రామంలో కాళికాదేవి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు గురువారం నుండి ప్రారంభమవుతాయని సర్పంచ్ అనిత తెలిపారు. ప్రతిష్టాపన కార్యక్రమాల్లో భాగంగా గురువా రం యాగశాల ప్రవేశం. గణపతి పూ, పంచామృతిభిషేకం లాంటి కార్యక్ర మాలు ఉంటాయని, శుక్రవారం దేవత ప్రతిష్ట కార్యక్రమాలు, బలీహారము, పూర్ణహుతి, అమ్మవారి కళ్యాణం, విశిష్ట పూజలు ఉంటాయని భక్తులు, గ్రామస్తులు, అధిఖ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆలయ కమిటీ సభ్యులు వెంకట్ నాయక్ మాట్లాడుతూ...కాళికాదేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొనాలని, 12వ ఫిబ్రవరి ఆదివారం అమ్మవారికి బోనాలు నిర్వహిస్తామని తెలిపారు.

# ఎన్‌ఫోర్స్‌మెంట్ వాహనంలో చిన్నారుల తరలింపు

**కిక్కిరిసిపోవడంతో ఊపిరి పీల్చుకునేందుకు తల్లడిల్లిన విద్యార్థినీలు... విద్యార్థులను కంటి వెలుగుకు ఎలా తరలిస్తారు.. అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు**



వాహనాన్ని అడ్డుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** సిద్దిపేట మున్సిపల్‌కు చెందిన ఎన్‌ఫోర్స్‌మెంట్ వాహనంలో చిన్నారులను తరలింపుతో, ఊపిరి పీల్చుకోవడానికి కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు అత్తు ఇమామ్ మెజహర్ మాలిక్ మండిపడ్డారు. బుధవారం సిద్దిపేట పట్టణంలో ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన విద్యార్థులను కుక్కికుక్కి మున్సిపల్ వాహనంలో ఎలా తరలిస్తారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ అధికారుల పిల్లల్ని కూడా ఇలాగే తరలిస్తారా అని ప్రశ్నించారు. కనీసం ఊపిరి కూడా రాకుండా వాహనంలో ఎందుకు ఎక్కించారని మండిపడ్డారు. మున్సిపల్ ఎన్ ఫోర్స్‌మెంట్ వాహనాన్ని ప్లాస్టిక్ విక్రయిస్తున్న దుకాణాలపై, ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసిన దుకాణాలను తొలగించేందుకు ఉపయోగిస్తారని అన్నారు. అలాంటి వాహనంలో విద్యార్థులను తరలించడం బాధకరమని తెలిపారు. విద్యార్థులను ఎక్కడికి తీసుకుళ్తున్నారని సంబంధిత ఉపాధ్యాయురాలిని అడగగా కంటివెలుగు కార్యక్రమానికి తీసుకు వెలుతున్నట్లు చెప్పారని తెలిపారు. 18 సంవత్సరాలు పైబడిన వారినే కంటి వెలుగుకు అర్హులని ప్రభుత్వం చెబుతుంటే కాని అధికారులు మాత్రం 8, 9వ తరగతి విద్యార్థులను కంటి వెలుగుకు ఎలా తరలిస్తారని మండిపడ్డారు. కంటి వెలుగుకు తరలిస్తున్నవిషయాన్ని విద్యార్థినీల తల్లిదండ్రులకు సమాచారం అందించారా అని ప్రశ్నించారు. కంటివెలుగు 100శాతం సక్సెస్ చేయాలని ఉద్దేశంతో అధికారలు ఇలాంటి చర్యలకు పాల్పడడం సిగ్గుచేటు అన్నారు. దీనిపై సిద్దిపేట కమిషనర్‌రవీందర్ రెడ్డి విద్యార్థినీల తల్లిదండ్రులకు ఏం సమాధానం చెప్తారని మండిపడ్డారు. విద్యార్థులకు అనుకోని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. కార్యక్రమంలో సిద్దిపేట మైనార్టీ పట్టణాధ్యక్షుడు సయ్యద్ అతిక్, ఎన్ఎస్‌ఏ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రషీద్, యూత్ కాంగ్రెస్ నాయకలు గయాజుద్దిన్ ఉన్నారు.



సిసిరోడ్డు పనులకు శంకుస్థాన నిర్వహిస్తున్న సర్పంచ్ సృజన

### సిసిరోడ్డు పనులకు భూమిపూజ

**అక్కన్నపేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** మండలంలోని గండిపల్లి గ్రామంలో బుధవారం సిసి రోడ్డు పనులకు సర్పంచ్ వంగపల్లి సృజన సంపత్‌కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా అధ్యక్షుడు ఇరుగు రమేష్, నాయకులు బానోతు రవిందర్, ఉప సర్పంచ్ జ్యోతిసంపత్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఆయిల్‌ఫామ్ సాగువైపు రైతులు మొగ్గు చూపాలి

**దుబ్బాక మర్కెట్ కమిటీ చైర్‌పర్సన్ చింతజ్యోతికృష్ణ**

**దుబ్బాక (అక్బర్‌పేట భూంపల్లి), ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:**



మాట్లాడుతున్న దుబ్బాక మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చింత జ్యోతి

అయిల్‌ఫామ్ పంటల సాగువైపు రైతులు మొగ్గు చూపాలని దుబ్బాక మర్కెట్ కమిటీ చైర్‌పర్సన్ చింతజ్యోతికృష్ణ అన్నారు. బుధవారం అక్బర్‌పేటభూంపల్లి మండల పరిధిలోని పోతారెడ్డిపేట గ్రామంలో రైతు వేదికలో ఆయిల్‌ఫామ్ సాగు పంటపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంట సాగుకు తెలంగాణ ప్రభుత్వం సబ్సిడి అందిస్తుందని, మార్కెట్ సౌకర్యం ప్రభుత్వమే కల్పిస్తుందని తెలిపారు. ఆయిల్‌ఫామ్ పంటలతో పాటుగా ఇతర పంటల సాగు, ఆదాయ వ్యయాలు రైతులకు తెలపడం జరిగింది. మండలంలో ఇప్పటి వరకు 320 ఎకరాల్లో పంట సాగు అవుతుందని తెలిపారు. చిన్న సన్నకారు రైతులు కూడా ఆయిల్ ఫామ్ పంటల వైపు మొగ్గు చూపాలన్నారు. ఆయిల్ ఫామ్ పంటతో అధిక లాభాలు అభిస్తాయని తెలిపారు. అలాగే వరి పంటలో మొగి పురుగు నివారణకు తగిన మందులు చల్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మండల ఫోరం అధ్యక్షుడు మంద చంద్రసాగర్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సిఎచ్. యాదగిరి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కుమ్మరి బాగులు, హెచ్‌ఓ బాలాజి, ఏఈఓలు నవ్య, రైతులు పాల్గొన్నారు.

### బదిలీపై వెళుతున్న ఎస్ఐ శ్రీధర్‌కు సన్మానం



ఎస్ఐ శ్రీధర్‌ను సన్మానిస్తున్న నాయకులు

**హుస్నాబాద్ టౌన్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** హుస్నాబాద్ ఎస్ఐగా రెండున్నర ఏండ్లు విధులు నిర్వర్తించి బుధవారం బదిలీపై వెళ్లిన ఎస్ఐ సజ్జనపు శ్రీధర్‌ను బిఆర్ఎస్‌వి రాష్ట్ర ప్రధానకార్యదర్శి సూరంపల్లి పర్శ రాములు, నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు గందె చిరంజీవి, యూత్ అధ్యక్షులు కామిరెడ్డి క్రాంతికుమార్, 19వ వార్డు కౌన్సిలర్ బొజ్జ హరీష్, పట్టణ యూత్ అధ్యక్షుడు మేకల వికాస్, సోషల్ మీడియా అధ్యక్షులు బస్వరాజు నాగరాజులు పోలీస్ స్టేషన్‌లో కలిసి సత్కరించారు.

### సంపూర్ణ అంధత్వ నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

**-ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్**



కంటివెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్

**గజ్వేల్, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):** సంపూర్ణ అంధత్వ నిర్మూలన ప్రభుత్వ లక్ష్యమని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. గజ్వేల్ మండలం బంగ్లావెంకటాపూర్‌లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చూపు కోల్పోయిన వారికి తిరిగి చూపు ప్రసాదించడానికి ముఖ్యమంత్రి కెసిఆర్ మహోన్నత లక్ష్యంతో చేపట్టిన కార్యక్రమమే కంటి వెలుగు అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బెండె మధు, సర్పంచ్ బాపిరెడ్డి, ఎంపిటిసి అన్వర్‌బేగం, ఏఎంసి డైరెక్టర్ నర్సింలు, మండల ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్, ఉపసర్పంచ్ స్వరూప, గ్రామ పార్టీ అధ్యక్షుడు రవీందర్‌గౌడ్, వైద్యులు, ఆశావర్కర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### రేవంత్‌రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**గజ్వేల్, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):** హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా ప్రగతిభవన్‌ను పేల్చివేయాలని విద్వేష పూరితంగా మాట్లాడిన పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గజ్వేల్ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి, రేవంత్‌రెడ్డికి ప్రజల్లో స్పందన రాకపోవడంవల్ల మతిభ్రమించి ఇలాంటి పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఈ దేశాన్ని, రాష్ట్రాన్ని ఆరు దశాబ్దాలకు పైగా పాలించిన ప్రజలకు ఏమీ ఒరగబెట్టలేదన్నారు. కాంగ్రెస్ అధిష్టానం వెంటనే రేవంత్‌రెడ్డిని బర్తరఫ్ చేయాలని, లేదంటే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు గల్లంతు చేసి ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. వెంటనే తెలంగాణ సమాజానికి, సిఎం కెసిఆర్‌కు రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

### వసతిగృహానికి రూ. కోటి కేటాయింపుపై గ్రామస్థుల హర్షం

**దుబ్బాక, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రామ్మక్కపేట గ్రామంలోఉన్న బాలిక గురుకుల పాఠశాలకు సిఎం కేసిఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి రూ. కోటి నిధులు కేటాయించిన సందర్భంగా సర్పంచ్ చింతల పద్మప్రభాకర్, ఎంపిటిసి సంగెపు శోభస్వామి ఆధ్వర్యంలో బుధవారం సిఎం, మంత్రి, ఎంపిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపడంతోపాటు వారి చిత్రపటాలకు పాలబిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు వడ్ల యాదగిరి, నాయకులు పాల్గొన్నారు.



చిత్ర పటాలకు పాలభిషేకం చేస్తున్న దృశ్యం



ఉపాధి హామీ పనులను ప్రారంభిస్తున్న కర్ర చాందీబాయి

## ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

**ఎంపీపీ అధ్యక్షురాలు చాందీబాయి**

**నారాయణఖేడ్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధి పనులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఖేడ్ ఎంపీపీ అధ్యక్షురాలు కర్ర చాందీబాయి అన్నారు. బుధవారం చల్లగిద్దా తండాలో ఉపాధి హామీ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నారాయణఖేడ్ మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రజా ప్రతినిధులు ఉపాధి హామీ ద్వారా పనులు ప్రారంభించేల చూడాలని ఆమె అన్నారు.గ్రామ సర్పంచ్కర్ర సుశీల రమేష్ చౌహాన్, గ్రామ ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలి

**-ఇంపాక్ట్ సదస్సులో ఢిల్లీ వసంత్ సూచన**

**జహీరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** స్థానికంగా ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ ఉపాధి అవకాశాలను కల్పించుకోవాల్సిన అవసరం ఉందని ఢిల్లీ వసంత్ సూచించారు. జహీరాబాద్ పట్టణంలో ఇపాక్ట్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా వ్యక్తిత్వ వికాస శిక్షణా సదస్సులు కొనసాగుతున్న విషయం పాఠకులకు విధితమే. కార్యక్రమంలో భాగంగా బుధవారం ఢిల్లీ వసంత్ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. గతంలో జహీరాబాద్ సర్వతోముఖాభివద్ధికై మహిళలకు, యువత కొరకు ఆర్థిక సాధికారత సదస్సులు నిర్వహించి చైతన్యపర్చినట్లు గుర్తు చేశారు. యువత ఉద్యోగ, ఉపాధి కోసం ఉన్న ఊరిని వదిలి వలస వెళ్లకుండా ఉన్న చోటనే ఉపాధి అవకాశాలను కల్పించుకోవాలని సూచించారు. స్టార్టప్ కంపెనీల ద్వార నూతన టెక్నాలజీతో ఆవిష్కరణలు సృష్టించి స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. యుతకు తన వంతు సహాయ సహకాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. బృంధ సభ్యులు యల్ జనార్ధన్ డిక్కి, యునుస్ఖాన్, మధుగొండ శ్రీను, స్లీవెన్ పాల్గొన్నారు.

## వ్యక్తిపై కొండెంగ దాడి.. ఆస్పత్రికి తరలింపు

**ఝరాసంగం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనంపై వెళుతున్న వ్యక్తిపై కొండెంగ దాడి చేసి గాయ పర్చిన సంఘటన బుధవారం మండల కేంద్రమైన ఝరాసంగం గ్రామ శివారులో చోటు చేసుకుంది. బాధితుడి కథనం ప్రకారం... గినియార్పల్లి గ్రామానికి చెందిన మోహన్రెడ్డి పని నిమిత్తం మండల కేంద్రమైన న్యాల్కల్కు వెళ్లి పనులు ముగించుకుని స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఝరాసంగం గ్రామ శివారులో ఆకస్మాత్తుగా కొండెంగ చేతిపైకి వచ్చి దాడి చేసిందన్నారు. చూసి చూసే లోపే చేయికి బలమైన గాయం చేసి పరారయిందన్నారు. అటుగా వెళుతున్న వ్యక్తి విషయాన్ని గమనించి ఝరాసంగంలోని ప్రాథ మిక ఆస్పత్రికి తరలిచంగా వైద్యులు ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించా రు.

## ముదిరాజ్ సంఘానికి ఆర్థిక సహాయం

**-దాతను సన్మానించిన గ్రామస్థులు**



న్యాయవాది రాజశేఖర్ను సన్మానిస్తున్న గ్రామస్థులు

**పాపన్నపేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** మండలంలోని మల్లపేటలో ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి హైకోర్టు న్యాయవాది, భారతీయ జనతా పార్టీ నాయకులు తాళ్లపల్లి రాజశేఖర్ బుధవారం 2లక్షలా 16 వేల ఆర్థిక సహాయం చేశారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు రాజశేఖర్ సీతారాముల స్వామి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి బైండ్ల సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ బాపురెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు చంద్రయ్య, నర్సింలు, సత్యనారాయణ, మెదక్ జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి ఆకుల సుధాకర్, బిజెపి మండల అధ్యక్షులు వడ్ల సంతోష్చారి తదితరులు పాల్గొన్నారు.

## ఘణంగా పంచముఖి హనుమాన్ వార్షికోత్సవాలు



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న నాయకులు

**జోగిపేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటి ఆవరణలోని శ్రీ పంచముఖి హనుమాన్ మందిరంలో వార్షికోత్సవాలను బుధవారంనాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి ఛైర్మెన్ మన్సాన్పల్లి మల్లిఖార్జున్గుప్త, మున్సిపల్ ఛైర్మెన్ జి.మల్లయ్య, మాజీ ఎంపిపి రామాగౌడ్, బిఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, కౌన్సిలర్ రంగసురేష్గుప్త, వ్యాపారస్తులు ఆంజనేయులు, నాగరాజు, అల్లె గోపాల్, జుట్టు విఠల్, డాకూరి గనేష్, ఆకుల యాదగిరి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## వీరశైవ లింగాయత్లను ఓబిసిలో చేర్చాలి



కమిషనర్తో వీరశైవ లింగాయత్ సమాజం నాయకులు

**సదాశివపేట ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:**
ఓబిసి సాధనకై వీరశైవ లింగాయత్ సంగారెడ్డిజిల్లా నాయకులు జహిరాబాద్ ఎంపి బిబిపాటిల్ ఆద్వర్యంలో మంగళవారం డిల్లీలోని ఓబిసి కమిషనర్ను కలిశారు.కమీనర్ను కలిసినవారిలో వీరశైవ లింగాయత్ సమాజం గౌరవఅధ్యక్షులు శివచందర్పాటిల్,అధ్యక్షులు ప్రసాదిమధుశేఖర్, కార్యానిర్వాహక అధ్యక్షులు ఇ.నర్సింలు,కోషాదికారి చంద్రకాంత్.రామకృష్ణ, ఎ. జగదీశ్వర్, పి.మల్లీకార్జున్ పాటిల్,సిద్దేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

**మునిపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** మేళాసంఘంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇంఛార్జ్ మండల విద్యాధికారి సి దశరత్ మాట్లాడుతూ స్వయం పరిపాలన దినోత్సవం ద్వారా విద్యార్థులలో ఉన్న బోధన నైపుణ్యాలు వస్తాయన్నారు. జిల్లా విద్యాధికారి హుస్సేన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇంఛార్జ్ మండల విద్యాధికారిగా శ్రీదేవి, ఉపాద్యాయురాలిగా అక్షిత, లక్ష్మి, మానస, ఖాతీజా, అంబిక, కార్తీక్లు బాధ్యతలు నిర్వహించారు. పాఠశాల ఇంఛార్జ్ ప్రధానోపాధ్యాయులు పి వీరన్న, ఉపాధ్యా యులు యం భుజంగం, పి గోపాల్, రత్నమ్మ, శ్రీకాంత్, మంజువాణి, ప్రశాంతిలు పాల్గొన్నారు.



మేళాసంఘం పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం దృశ్యం

# యాదవులను ముందస్తు అరెస్టులు సబాబు కాదు

**సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నారాయణ యాదవ్**



నారాయణ యాదవ్ను ముందస్తుగా అరెస్ట్ చేసిన పోలీసులు

**గుమ్మడిదల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో యాదవులు ప్రధాన డిమాండ్లు యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి ఏడాది బడ్జెట్లో 5 వేల కోట్లు కేటాయించాలి, ఎస్ఎన్టి రిజర్వేషను పునరుద్ధరించాలని, రెండవ విడత గొర్రెల పంపిణీ వెంటనే చేపట్టాలని కారణాలతో అసెంబ్లీ ముట్టడికి పిలుపునివగా పోలీసులతో ముందస్తుగా అసెంబ్లికి వెళ్లనివ్వకుండా ఇంటి వద్ద యాదవ హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిని జిల్లా అధన్యక్షకార్యదర్శులను సభ్యులను అరెస్ట్ చేశారు. సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నారాయణ యాదవ్ను మార్గమధ్యలో గుమ్మడిదలలో పోలీసులు అడ్డుకొని ఇంటివద్ద పోలీసుల పరిరక్షలో అరెస్ట్ చేసి ఉంచారు. అదేవిధంగా కానుకుంట యాదవ్ సంఘం అధ్యక్షుడు జంగిడి బిక్షపతి, సభ్యులను మార్గమధ్యలో అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 20 శాతం యాదవులు ఉన్నందున యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, గొర్రెలకు, బ్రరెలకు పరిమితం కాకుండా విద్యారంగంలో, ఆర్థికంగా వ్యాపారాలు చేయాలంటే యాదవ కార్పొరేషన్ వెంటనే అమలు చేయాలని, గొర్రెలకు, బర్రెలకు పరిమితం కాకుండా విద్యారంగంలో, ఆర్థికంగా వ్యాపారాలు చేయాలంటే యాదవ కార్పొరేషన్ వెంటనే అమలు చేయాలని అదేవిధంగా ఎస్, ఎన్, టి రిజర్వేషన్లు పునరుద్ధరించాలని, రెండవ విడత గొర్రెలను పంపిణీ చేయాలని, యాదవులకు నామినేటెడ్ పదువులు ఇవ్వాలని ఆయన కోరారు, ప్రభుత్వం యాదవులకు హక్కుల అణచివేతకు ప్రయత్నిస్తుందని తప్ప, మా యొక్క అభివృద్ధికి సహకరించపోవడం బాధాకరం మా హక్కులను మాకు వెంటనే కల్పించాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి తరుపున కోరుచున్నాము. ఒకవేళ యాదవులను సానుకూలంగా ప్రభుత్వం స్పందించకుండా మాపట్ల మొండి వైఖరి చూపిస్తే వచ్చే ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పామని వారు ఆరోపించారు.

## పాత పంటలతో ఆరోగ్యం పదిలం



పాత పంటల జాతరను భాజాబజంత్రీలతో స్వాగతం పలుకుతున్న దృశ్యం

**న్యాల్కల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** పాత పంటలతో మానవ ఆరోగ్యం పధిలంగా ఉండటం తధ్యమని ప్రజాప్రతినిధులు, అధికారులు సూచించారు. బుధవారం న్యాల్కల్లో డిడిఎస్ నిర్వహిస్తున్న 23వ పాత పంటల జాతర మండల కేంద్రమైన న్యాల్కల్లో నిర్వహించారు. గ్రామానికి అందంగా అలంకరించిన ఎడ్ల బండ్లను భాజలు భజాయిస్తుండగా యువత నృత్యాలు చేస్తూ, మహిళలు కోలాటలు ఆడుతూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామ శివారులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శిబిరంలో మండల స్థాయి సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి అధ్యక్షులు అంజమ్మ, గ్రామ సర్పంచ్ శివశంకరయ్య స్వామి, ఎంపిటిసి సభ్యులు పడకంటి సంగమ్మ, ఎంపిడిఓ వెంకట్రెడ్డి, బసంత్పూర్ ఏఆర్ఎస్ బాధ్యులు విజయలక్ష్మి, బీదర్లోని చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఆనందరావుఉలు హాజరై జ్యోతి ప్రజ్వలన చేయగా అలిగెలు, కోలాటం, సంప్రదాయ నృత్యాల నడుమ మహిళా రైతుల విత్తన ప్రతిస్టాపన చేసి జాతర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 20 ఏండ్ల పాత పంటల జాతర సినిమాను ప్రదర్శించారు. మండలంలోని జీవవైవిద్య సంరక్షు రైతులు మేతరి అనితమ్మ, కర్నె సుజాతలను అథితులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించిన ప్రముఖులు తాము చిన్నతనంలో పాత పంటల వంటకాలనే భుజించే వారమని, ఫలితంగా ఆరోగ్యంగా ఉండేవారమన్నారు. రసాయన ఎరువులతో పండిస్తున్న పంటలను భుజిస్తుండటంతో నేడు చిన్న వయసులోనే బిపి, షుగర్ లాంటి వ్యాధులకు గురికావాల్సి వస్తోందని విచారం వ్యక్తం చేశారు. ప్రతి రైతు తమకు గల భూమిలో కొంతలో అయినా పాత పంటలను పండించుకుని ఆహారంగా స్వీకరించాలని, అప్పుడే సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. అంతకు ముందు డిడిఎసన కో-ఆర్డినేటర్ ఎన్ వినయ్కుమార్ జాతను పరిచయం చేశారు.



తండాలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

## తండాల్లో హాత్ సే హాత్ జోడో

**జహీరాబాద్(మొగుడంపల్లి), ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలంలోని హరిచంద్ నాయక్ తండా, ఉప్పర్పల్లి తండాలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి జెట్టి గీతారెడ్డి ఆదేశాల మేరకు బుధవారం హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ శ్రేణులు పార్టీ జండాలను ఆవిష్కరించి తండాల్లో కార్యక్రమాలను ప్రారంభించారు. తండాల్లోని గడప గడకు రాహుల్ గాంధీ సందేశ పత్రాలను పంపిణీ చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధిని, అధికారంలోకి రాగానే చేపట్టే అభివృద్ధిపై నాయకులు వివరించారు. బిఆర్ఎస్, బిజెపి వైఫల్యాలను వివరించారు. కార్యక్రమంలో ముగుడంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్సుద్ అహ్మద్, ఎంపిపి ప్రియాంక గుండారెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ మల్లికార్జున్రెడ్డి, మాడ్గి సర్పంచ్ హర్షద్ పటేల్, గోపన్పల్లి ఎంపిటిసి సభ్యులు రామచందర్, నాయకుఉలు గుడిపల్లి మోహన్రెడ్డి, ఇప్పపల్లి బాబాపటేల్, ధనసిరి ఎమ్ వినాయక్రెడ్డి, జెట్టప్ప, చందర్ నాయక్, రాజు పవర్, గోపాల్ పవర్, పవన్ రాథోడ్, బిచ్చన్న, మల్లన్న, నర్సింలు, నారాయణ చౌహాన్, సీతారాం పవర్ పాల్గొన్నారు.

**గట్ లింగంపల్లిలో..**

**మనూర్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** మండలంలోని గట్ లింగంపల్లి గ్రామంలో బుధవారం టీపిసిసి ఉపాధ్యక్షులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, జిల్లా నాయకులు పట్లోళ్ల సుధాకర్ల ఆధ్వర్యంలో హాత్ సే మాత్ జోడో కార్యక్రమం కొనసాగింది. గ్రామంలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి గ్రామంలోని గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేపట్టే సంక్షేమ కార్యక్రమాలు, చేసే అభివృద్ధి పనులపై వివరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజిరెడ్డి, రూదగొండ సర్పంచ్ రాజు, నాయకులు దౌలత్రావ్ పాటిల్, ధన్రాజ్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## మాకొద్దు.. బాబు మోహన్

**బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు కాల రాములు**



మాట్లాడుతున్న బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు కాల రాములు

**అల్లాదుర్గం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** అందోల్ నియోజకవర్గం మాజీ మంత్రి బాబు మోహన్ మాకొద్దు.. మాకొద్దు... అంటూ బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు కాల రాములు, అల్లాదుర్గం అసెంబ్లీ సాధన కమిటీ అధ్యక్షుడు కె బ్రహ్మం లు ఆరోపించారు. బుధవారం నాడు బిజెపి పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఇటీవల జోగిపేట పట్టణ సీనియర్ బిజెపి నాయకులు పల్లె వెంకటరమణకు బిజెపి నియోజకవర్గ నాయకులు మాజీ ఎమ్మెల్యే బాబు మోహన్ ఫోన్కాల్లో మాట్లాడుతూ చెప్పుతో కొడతా.. అని అనడం, బూతు మాటలు తిప్పడం, దురుసుగా మాట్లాడిన మాటలను బిజెపి మండల కార్యవర్గం తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బిజెపి నాయకుడిపై బాబు మోహన్ మాట్లాడిన తీరు చూస్తుంటే బిజెపి నాయకుడిని అవమానపరిచేవిధంగా మాట్లాడారన్నారు. ఈ విధంగా మాట్లాడిన బాబు మోహన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉంటే, నియోజకవర్గ ఇంఛార్జ్గా ఉన్న బిజెపి పార్టీ తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని వారు తెలిపారు. బిజెపి పార్టీ అభిమానంతో బిజెపి పార్టీలో కలవడానికి ఎంతోమంది సిద్ధంగాఉన్న బాబుమోహన్ ఎమ్మెల్యే అభ్యర్థి అనడంతో పార్టీలో చేరడానికి బిజెపి అభిమానులు జంకుతున్నారన్నారు. నియోజకవర్గంలో ప్రజలు బిజెపిలో కలవడానికి ఎంతో ఉత్సాహంగా ఉన్న ఎమ్మెల్యే అభ్యర్థి బాబు మోహన్ అనడంతో వెనకడుగు వేస్తున్నారన్నారు. గతంలో టిఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు మాజీ ఎమ్మెల్యే బాబు మోహన్ రోడ్డుమీదనే టిఆర్ఎస్ కార్యకర్తలపై కాలులేపి తన్నడానికి ప్రయత్నించిన చరిత్ర ఆయనదని, ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ నష్టపోవాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైన పార్టీ అధిష్టానవర్గం బాబు మోహన్పై చర్యలు తీసుకొని, అందోల్ నియోజకవర్గం నుండి ఇంఛార్జ్గా తొలగించి వచ్చేఎన్నికలలో అందోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే నూతన అభ్యర్థిని వెంటనే ఖరారు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మెట్టపల్లి కిష్టయ్య (వెంకట్రావ్పేట), రామకృష్ణ, ఇందిరా, కాశినాథ స్వామి తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవస్థానం తృతీయ వార్షికోత్సవాలు

**సంగారెడ్డి మున్సిపాలిటి ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:**
సంగారెడ్డి సమీపంలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానము తృతీయ వార్షికోత్సవ కార్యాక్రమాలు బుదవారం నుండి ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరిగే ఈకార్యాక్రమాలలో మొదటి రోజు గణపతిపూజ, పుణ్యా వాచనం, అఖండదీపస్థాపన,గణపతి హోమం, కుంకుమార్చన, మహాప్రసాద వితరణ కార్యాక్రమాలు నిర్వహించినట్లు నిర్వాహకతులు తెలిపారు.తృతీయ వార్షికోత్సవకార్యక్రమానికి శ్రీమాధవానంద సరస్వతీ స్వామీ వారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారని వారు తెలిపారు..భక్తులు అధిక సంఖ్యలో పాల్గోనడంతో వార్షీకోత్సవ ఉత్సవాలను విజయవంతం సాగుతున్నాయి.



వేలం పాట నిర్వహిస్తున్న కమిషనర్

## కాంప్లెక్స్లో దుకాణాలకు వేలం

**- 67 దుకాణాల్లోని 26 దుకాణాలకు వేలం పూర్తి**

**జహీరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణంలోని జాతీయ రహదారి పక్కన ఇటీవల ప్రారంభించిన షాపింగ్ కాంప్లెక్స్లోని దుకాణాలకు బుధవారం వేలం పాటలు నిర్వహించారు. కాంప్లెక్స్లో 67 దుకాణాలు ఉండగా 26 దుకాణాలకు వేలం వేసి అద్దెదారులను అధికారులు ఖరారు చేశారు. మున్సిపల్ కమీషనర్ కథనం ప్రకారం...కాంప్లెక్స్లోని 67 దుకాణాలకు గాను 53 దుకాణాలకు వేలం కోసం నోటిఫికేషన్ జారీ చేయగా 33దుకాణాలకు గాను ఆక్షన్ కొరకు ధరఖాస్తులు వచ్చాయన్నారు. కార్యాలయానికి వచ్చిన ధరఖాస్తులను పరిశీలించాక బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ధరఖాస్తుదారుల సమక్షంలో ఓపెన్ ఆక్షన్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. కొందరు ధరఖాస్తు దారులు రెండు, మూడేసి దుకాణాల కోరం ధరఖాస్తు చేసుకోవడంతో ఒక దుకాణం కొరకు వేలం పాడిన వారికి మరో దుకాణం కొరకు వేలం పాడే అవకాశాలు ఇవ్వకపోవడంతో 26 దుకాణాలను మాత్రమే అద్దెదారులకు ఖారారు చేశామన్నారు. వేలం వేసిన దుకాణల్లో దుకాణం నెంబర్ 24కు అత్యధికంగా 66వేల రూపాయలు పలుకగా దుకాణం నంబర్ 3కు 40వేల 5వందల రూపాయలు పలికింది. ఫస్ట్ఫ్లోర్లోని దుకాణం నంబర్ 10కి అతితక్కువగా 1వేయి 5వందల మాత్రమే పలికింది.

## కాట శ్రీనివాస్ గౌడ్ విమర్శలు అర్థరహితం

**బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు

**పటాన్చెరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** సమస్యపై అవగాహన లేకుండా కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ నాయులు కాట శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం వారి అవగాహనరాహిత్యానికి నిదర్శమని భారత రాష్ట్ర సమితి పటాన్చెరు సీనియర్ నాయకులు విమర్శించారు. బుధవారం పటాన్చెరు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భారత రాష్ట్ర సమితి పటాన్చెరు మండల అధ్యక్షులు పాండు, పటన్చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయులు, దరశథ్రరెడ్డి, వెంకట్రెడ్డిలు మాట్లాడుతూ పటాన్చెరు మండలం భానుర్ గ్రామపంచాయతీ పరిధిలోని పశువైద్యశాలకు సంబంధించిన ప్రహరీ గోడను ఇటీవల గ్రామపంచాయతీ సర్పంచ్, కొందరు వార్డు సభ్యులు ప్రభుత్వం అనుమతి లేకుండా ధ్వంసం చేయడంతో పాటు వ్యాపార సముదాయాన్ని నిర్మిస్తున్నారని తెలిపారు. ఈ అంశంపై సంబంధిత శాఖ అధికారులకు పోలీసులకు, సంబంధిత శాఖ అధికారులు పోలీసులకు, సంబంధిత ప్రభుత్వ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. విచారణ అనంతరం పనులు నిలిపివేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సత్యానారాయణ, అజ్మత్, సాయినాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే

**గుమ్మడిదల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మెంగని బిక్షపతి అనారోగ్యంతో మృతిచెందడం జరిగింది. స్థానిక బిర్ఎస్ పార్టీ నాయకుల ద్వార సమాచారాన్ని తెలుసుకున్న పటాన్చెరు శాసనసభ్యులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ స్పందించి తన సోదరుడు రాష్ట్ర నాయకులు గూడె మధుసుదన్రెడ్డి ద్వారా ఆ కుటుంబానికి అండగా నిలుస్తూ 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంచు స్వామి, బద్దుల నర్సింగ్రావు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శివకుమార్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బోయిని వెంకటేష్, సుంచు గోపాల్, కావలి బిక్షపతి, బద్దుల కృష్ణ, బాలయ్య, సుక్క వెంకటయ్య, రాజు, తొంట ఆంజనేయులు, మింగని మల్లయ్య, కుమార్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి జాతర మహోత్సవానికి విరాళం అందజేత

**గుమ్మడిదల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామంలో ఈ నెల 12వ తేదీ నుండి 16వ తేదీ వరకు జరగబోయే శ్రీ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవానికి 15 వేల రూపాయలు విరాళాన్ని సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కాట సుధాశ్రీనివాస్ గౌడ్ అందజేశారు. ఈ గ్రామ అధ్యక్షుడు వెంకటేష్, వార్డ్ మెంబర్ మల్లేష్, బిక్షపతి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జెఇఇ మొయిన్స్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

**హత్నూర ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:** హత్నూరలోని అంబేద్కర్ గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులు జెఇఇ మొయిన్స్లో ఉత్తమ ప్రతిభ చాటారని కళాశాల ప్రిన్సిపల్ వివేకానందా తెలిపారు. మంగళవారం ఎన్టిఎ విడుదల చేసిన ఫలితాలలో కళాశాలకు చెందిన 25మంది ఉత్తమ ప్రతిభ కనిబరిచారని అన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యాక్ర మంలో అభినందించి సన్మానించారు.కార్యాక్రమంలో ప్రిన్సిపల్ వివేకానందా, అధ్యాపకులు,సిబ్బంది పాల్గొన్నారు.



ఛలో ఢిల్లీ వెళుతున్న లింగాయత్లు

## లింగాయత్ల ఓబిసి సాధనకై ఛలో ఢిల్లీ

**మనూర్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** వీరశైవ లింగాయత్లను ఓబిసిలో చేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 9వ తారీఖున ఢిల్లీలోని జాతీయ బిసి కమీషన్ చైర్మన్ను కలిసేందుకు బుధవారం రాష్ట్ర వీరశైవ లింగాయత్ సమాజన ప్రతినిధులు ఎంపి బిబి పాటిల్ ఆధ్వర్యంలో ఢిల్లీకి పయనమయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో వీరశైవ లింగాయత్లు బిసిలుగా గుర్తించినా కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే ఉపాధి అవకాశాలు అందకపోవడంతో వెనుకబాటు తనానికి గురికావాల్సి వస్తోందని లింగాయత్ సమాజ్ ప్రతినిధులు అట్టికె జగదీశ్వర్, మల్లికార్జున్పాటిల్, సిద్దేశ్వర్, బాపుపాటిల్, న్యాయవాది బసవరాజు, శ్రీశైలం, దిగంబరలు విచారం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సరిహద్దులోని ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడులలో బలంగా ఉన్న లింగాయత్లను నేటికీ రిజర్వేషన్లు లేక జనరల్ కేటగిరిలో ఉండటం శోచనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వీరశైవ లింగాయత్లను ఓబిసిలో చేర్చాలని 9న జాతీయ బిసి కమీషన్ని వినతి పత్రం అందచేయనున్నట్లు వివరించారు.

## దర్గాను దర్శించుకున్న టిపిసిసి నేత

**-జాతరకు వేలాదిగా తరలివచ్చిన జనం**



దర్గాను దర్శించుకుంటున్న టిపిసిసి నేత నరోత్తం

**న్యాల్కల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన న్యాల్కల్ గ్రామ శివారులో కొనసాగుతున్న హజ్రత్ పీర్గైబ్ సాహెబ్ జాతర ఉత్సవాలకు బుధవారం వేల సంఖ్యలో జనం తరలివచ్చి దర్గాను దర్శించుకుని తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. జిల్లాలోని ఆయా ప్రాంతాలతో పాటు కర్ణాటక నుంచి జనం పెద్ద సంఖ్యలో జాతరకు చేరుకోవడంతో జాతరలో ఇసుక వేస్తే రాలనంత జనం కానవచ్చింది. జాతరను పురష్కరనించుకుని టిపిసిసి నేత వై నరోత్తం జాతరకు చేరుకుని దర్గాను దర్శించుకుని దర్గాపై దట్టీని అలంకరించారు. నరోత్తంకు జాతర కమిటి బాధ్యులు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్, నాయకులు మహ్మద్ యూసుఫ్, దర్గా కమిటి అధ్యక్షులు యూనూస్ ఖాన్, నాయకులు నర్సింలు, వాహబ్, సయ్యద్ ఆహ్మద్, జగన్నాథ్, శివస్వామి, రాంచందర్, బసయ్యస్వామి, జాతరకు మండల జడ్పీటిసి సభ్యురాలు బోడ స్వప్న భాస్కర్ బిఆర్ఎస్ నాయకులు మఠం శివస్వామి, సంజీవులు, సయ్యద్ షకీల్, బస్వరాజన, మక్సూద్, ముస్తఫాలతో కలిసి చేరుకుని దర్గాను దర్శించుకుని మొక్కబడులు చెల్లించుకున్నారు.

## వీరశైవ జగద్గురు రుణుకాచార్య విగ్రహావిష్కరణ

**ఝరాసంగం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలో ఈ నెల 10వ తారీఖు నుంచి 12వ తేదీ వరకు శ్రీ వీర శైవ జగద్గురు రేణుఖాచార్య మహాస్వామి విగ్రహావిష్కరణ మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు వీరశైవ జంగమ సమాజము కమిటి, మహోత్సవ నిర్వాహక కమిటి అధ్యక్షులు ఎస్ రుద్రయ్యస్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 10, 11వ తారీఖులలో స్థానిక పురరోహిత అర్చకులైన స్వాములచే వైదిక సంస్కార క్రియలు, విగ్రహ శుద్ధి, వివిధ ఆవాసాల ప్రకీయలు జరుపబడతాయన్నారు. 12వ తేదీన ఉదయం 11 గంటలకు 108 శ్రీశ్రీశ్రీ స్మోఏశ్వర శివాచార్యలు బిచ్కుంద సంస్థాన్ మఠ్ వారిచే విగ్రహ ఆవిష్కరణ, మధ్యాహ్నం 1.30 గంటలకు ప్రసాద వితరణ(అన్నదానం) చేపడతామన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 108 వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్, ముఖ్య వక్తగా రంజోల్ రాజయోగ పీఠము మఠం రాచయ్యస్వామి, విశిష్ట అతిథులుగా హిరేమఠ్ హణేగావ్, మహారాష్ట్ర 108 శ్రీ వంకర లింగ శివాచార్య స్వామీజి, న్యాల్కల్ మండలం న్యామతాబాద్ హనుమాన్ మందిర యం సిద్దయ్యస్వామి, కుప్పానగర్ బసవలింగ అవధూతగిరి మహారాజ్, కోహీర్ మండలం పైడిగుమ్మల్ జగద్గురు సిద్దయ్యస్వామిలు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం

**గ్రామ సర్పంచ్ కుమారుడు పబ్బతి లక్ష్మారెడ్డి**



విజేత జట్టుకు షీల్డ్ను అందజేసిన దృశ్యం

**సదాశివపేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:**
వెల్టూర్లో పబ్బతి లక్ష్మమ్మ బుచ్చిరెడ్డి పేరుమీద నిర్వహించినటువంటి క్రికెట్ టౌర్నమెంట్ వెల్టూరు గ్రామ సర్పంచ్ కుమారుడు పబ్బతి లక్ష్మారెడ్డి నిర్వహించారు. క్రికెట్ టౌర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు పాల్గొన్నారు. ఈ టౌర్నమెంట్లో విన్నర్గా నిలిచినటువంటి బ్లాస్టర్ టీమ్ మొదటి బహుమతి 50వేల రూపాయలు, రెండవ బహుమతి రాయల్ లెజెండ్ టీమ్కు 20వేల రూపాలయలను వెల్టూర్ గ్రామ సర్పంచ్ పబ్బతి లక్ష్మారెడ్డి నగదు రూపనా అందజేశారు. సదాశివపేట ఎంపిపి తొంట యాదమ్మ కిష్టయ్య, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గడీల సుధీర్రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, ముభారక్పూర్ సర్పంచ్ దాసు, మాజీ సర్పంచులు వెల్టూర్ సత్యం, మాణిక్, ఉపసర్పంచ్ రవి, రాజు, చోటుమియా, సురేష్, శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా చండీ హోమం

**సదాశివపేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని తంగడపల్లి శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం గురుగంగాధర మహా స్వామి ఆశ్రమంలో 27వ వార్షిక మహోత్సవంలో కోటి భువనేశ్వరిమాత ఆలయ శంఖుస్థాపన మహోత్సవాల్లో భాగంగా 9 రోజులు అంగరంగ వైభవంగా నిత్య చండీ హవనంలో బుధవారం ఐదవ రోజు షట స్థల శివయోగి శివాచార్య మహా స్వామి సన్నిధ్యం నిర్వహించడం జరుగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగా యత్ సమా జం ప్రధాన కార్యదర్శి అన్మిశెట్టి జయ ప్రకాష్, అర్చకులు జంగం మహేష్స్వామి, జంగం విజయ్ కుమార్స్వామి, జంగం కేదా ర్నాథ్స్వామి, జంగం ఓంకా ర్స్వామి, జంగం సతీష్స్వామి, భక్తులు పాల్గొన్నారు.



హోమం నిర్వహిస్తున్న దృశ్యం